# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

ఐదవ పాఠము

## సంఘము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్ఠింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

అనుమతి ........ 2

పాత నిబంధన ........ 3

యేసు ........ 6

అంతర్భావములు ........ 8

ఉద్దేశము ........ 9

విశ్వాసులు మరియు అవిశ్వాసులు ........ 10

బాధ్యత ........ 11

పరిశుద్ధమైన ........ 13

నిర్వచనం ........ 14

ప్రజలు ........ 17

దృశ్య సంఘము ........ 18

అదృశ్య సంఘము ........ 20

సార్వత్రిక సంఘము ........ 22

నిర్వచనం ........ 22

దృశ్యమైన సార్వత్రిక సంఘము ........ 24

అదృశ్యమైన సార్వత్రిక సంఘము ........ 27

రక్షకుడొక్కడే ........ 28

ఒకే మతము ........ 29

సహవాసము ........ 32

దృశ్య సంఘము ........ 32

కృపా సాధనములు ........ 33

ఆత్మసంబంధమైన వరములు ........ 35

భౌతిక వస్తువులు ........ 36

అదృశ్య సంఘము ........ 37

క్రీస్తుతో ఐక్యత ........ 37

విశ్వాసులతో ఐక్యత ........ 39

ముగింపు ........ 41





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

ఐదవ పాఠము

సంఘము

## ఉపోద్ఘాతము

ఆధునిక ప్రపంచములో, “సంఘము” అనే మాట వినబడగానే అది, క్రైస్తవులు దేవుని ఆరాధించు ఒక కట్టడమైయున్నదని ఆలోచించేవారు అనేకులున్నారు. కొన్ని పర్యాయాలు ఈ కట్టడములు భారీగాను, ఆకర్షణీయంగాను, అలంకారికమైనవిగాను, కళాకృతులతో అందంగా తీర్చిదిద్దబడినవిగాను ఉంటాయి. కొన్ని సార్లు అవి చిన్న ప్రార్థనా మందిరములుగాను, సామాన్యంగా సజ్జీకరింపబడినవిగాను ఉంటాయి. కొన్ని సార్లు అవి ప్రార్థనా మందిరములుగా మార్చుకొనబడిన గిడ్డంగులైయుంటాయి. కొన్ని సార్లు అవి గృహాలు, చిన్న చిన్న పూరి గుడిసెలు, లేదా ఆరాధించేవారు అపాయము నుంచి కాపాడుకొనడానికి దాగుకొను గుహలైయుంటాయి. కాని అపొస్తలుల విశ్వాస ప్రమాణములో, బైబిలులో ఉన్నట్టుగానే, “సంఘము” అనే పదము మొట్టమొదట దేవుని ప్రజలను, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ యందలి విశ్వాసమును ఒప్పుకొనువారి చేత రూపుదిద్దుకొన్న పరిశుద్ధ సమాజమును సూచిస్తుంది.

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన పరంపరలో మనము అధ్యయనము చేస్తున్న పాఠములలో ఇది ఐదవ పాఠం. దీనికి “సంఘము” అను శీర్షిక పెట్టబడింది. ఈ పాఠంలో, మంగళప్రదమైన ఈ వ్యవస్థ యందు విశ్వాసమును ప్రకటించుచున్న అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ప్రకటనలను మనము వివరంగా చూస్తాము.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘమును గూర్చి విదితంగా ఇలా వివరిస్తుంది:

> పరిశుద్ధ సార్వత్రిక సంఘమును, పరిశుద్ధుల సహవాసమును నేను నమ్ముతున్నాను

విశ్వాస ప్రమాణములోని ఈ మాటలు పరిశుద్ధాత్మ మరియు ఆయన పరిచర్యల విభాగంగా కనిపిస్తాయి. ఎందుకనగా పరిశుద్ధాత్మ సంఘముతో ప్రతి దినము ప్రత్యక్షంగా ఐక్యము కలుగజేసుకొనుచుండు త్రిత్వములోని పురుషమూర్తియై యున్నాడు. కాబట్టి, మనము సంఘమనే అంశాన్ని పరిశుద్ధాత్మను గూర్చిన పాఠంలో చేర్చుకొని యుండేవారమే. కాని సంఘమును గూర్చి సంపూర్తిగా ఒక పాఠం ఉంటేనే బాగుంటుందని మేము ఆలోచించాము ఎందుకనగా క్రైస్తవ్యమునకు, మరియు క్రీస్తు అనుచరులముగా మన జీవిత అనుభవమునకు సంఘము ఎంతో మూలాధారమైనదై యున్నది.

ఇంతకు ముందు పాఠంలో మేము పేర్కొన్నట్టుగా, సంఘములో నున్న విశ్వాసమును ఒప్పుకొనడమనేది, సంఘములో మనకున్న విశ్వాసం ఏదో ఒక విధంగా దేవునిలో మనకు ఉన్న విశ్వాసమును పోలియున్నది కాబట్టి సంఘము మీద విశ్వాసమును ఒప్పుకొనుట ఎబ్బెట్టుగా ఉంటుందని ప్రొటెస్టెంటువారనేకులు అనుకుంటారు. మనము సంఘమును నమ్ముచున్నామని విశ్వాస ప్రమాణము చెప్పినంత మాత్రాన, మనము రక్షణ కొరకు సంఘమును నమ్ముతున్నామని అర్థం కాదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రక్షణార్థమైన విశ్వాసము క్రీస్తులో, క్రీస్తులో మాత్రమే ఉంటుంది. కాని సంఘమును గూర్చి బైబిలు బోధిస్తుంది, మరియు సంఘము క్రైస్తవులకు ప్రాముఖ్యమైనదని కూడా బైబిలు ఉపదేశిస్తుంది గనుక మనము బైబిలును నమ్ముతున్నామనే అవగాహనతో సంఘమును నమ్ముతున్నాము. పరిశుద్ధుల సహవాసమును నమ్ముచున్నామని ఒప్పుకొనుటలో కూడా ఉన్న వాస్తవము ఇదే. ఇతర విశ్వాసులను మన రక్షణ కొరకు నమ్మడంలేదు. కాని మనకు సువార్త నందించడానికి, మనము పరిచారము చేయడానికి, మరియు మన విశ్వాసమును బలపరచడానికి దేవుడు ఇతర విశ్వాసులను వాడుకుంటాడనే బైబిలు బోధను నమ్ముతున్నాము.

సంఘమును గూర్చిన పాఠం విశ్వాస ప్రమాణములో తలపోయబడిన నాలుగు ప్రధాన బోధలుగా విభజింపబడింది. మొదటిగా, సంఘమును గూర్చిన దేవుని అనుమతిని చూస్తాము. రెండవదిగా, సంఘము పరిశుద్ధమైనదను వాస్తవమును చర్చిస్తాము. మూడవదిగా, సంఘము "సార్వత్రికమైనదనే" విషయాన్ని వివరిస్తాము. మరియు నాలుగవదిగా, సంఘము ఒక సహవాసమైయున్నదనే అభిప్రాయాన్ని అన్వేషిస్తాము. అపొస్తలుల విశ్వాస ప్రమాణములో రూఢిపరచబడినట్టు, సంఘము యొక్క గుర్తింపును మరియు స్వభావమును మనము గ్రహించడానికి ప్రతి విభాగం మనకు సహాయకరంగా ఉంటుంది. సంఘము యొక్క దైవిక అనుమతి అనే అంశముతో మొదలుపెడదాము.

## అనుమతి

నేటి ప్రపంచంలో, సంఘము అనవసరమని నమ్మేవారు — లేదా కనీసం అది అవసరం లేదన్నట్టుగా ప్రవర్తించే క్రైస్తవులు ఎందరో ఉన్నారు. అనేక సందర్భాలలో, సంఘము వంటి వ్యవస్థలు మనము దేవునితో కలిగియుండు వ్యక్తిగత సంబంధము మధ్యలో చొరబడుతున్న మానవ కల్పితములని చిత్తశుద్ధిగల విశ్వాసులు అనుకుంటారు. కాని లేఖనము ఇందుకు చాలా భిన్నముగానున్న దృష్టికోణాన్ని బోధిస్తుంది. సువిశాల భావం చొప్పున, సంఘము ఈ పుడమిపై దేవుని రాజ్యమైయున్నది, ఆయన ప్రత్యేకించుకొనిన ప్రజల సమూహమైయున్నది, మరియు ఆయన యెడల విశ్వసనీయులైయున్నవారికి కృపను ప్రసాదించు ప్రధాన మాధ్యమమైయున్నది. లేఖనము ప్రకారము, మనము దేవునితో సంబంధమును నెలకొల్పుకొని దానిని నిర్వహించుకొనుటలో సంఘము కీలకమైయున్నది.

సంఘము దేవుడు అనుమతించిన విషయమని మనము చెప్పుకొనినప్పుడు, ఆయన దానిని ఒక ఉద్దేశంతో ఏర్పాటుచేసాడనేది, దానికి అధికారమిచ్చాడనేది మన భావం. సాధారణ మాటల్లో, దేవుడు సంఘమును అమోదిస్తున్నాడని లేఖనము బోధిస్తుంది. ఈ లోకములో ఆయన బృహత్కార్యమును అమలు చేయడానికి సంఘము ఆయన అభిషేకించిన వ్యవస్థయైయున్నది. మత్తయి 16:18లో యేసు స్వయంగా చెప్పినట్టుగా:

> **. . . నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు (మత్తయి 16:18).**

సంఘము, పతనమైన మానవులు ఆవిష్కరించుకున్నది కాదు. సంఘమునకు యేసే పునాదియైయున్నాడు.

కాబట్టి, చరిత్ర యందంతటను సంఘములోని లోపములను మనము గమనించుచున్నప్పటికిని, కొన్ని పర్యాయాలైతే సంఘములు సువార్త బోధల నుంచి, అవి యిక దేవుని సంఘములు కావన్నట్టు కనిపించునంత ఎడంగా వెళ్లిపోతున్నాయని గ్రహించుచున్నప్పటికిని, సంఘము నిష్ ప్రయోజనకరమైనదని లేదా అది అనవసరమని మనము ఒక తుది అభిప్రాయమును ఏర్పరచుకొనకూడదు. సంఘమును గూర్చి దేవుడిచ్చిన అనుమతిని అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ విధంగా రూఢిపరచుచున్నది:

> సంఘమును నేను నమ్ముచున్నాను.

ఇంత వరకు మనము నేర్చుకున్న పాఠముల నుంచి మీరు జ్ఞాపకం చేసుకొనుచున్నట్టు, అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఆది సంఘముల విశ్వాస సంబంధమైన నియమముల సారంశమైయున్నది. విశ్వాస సంబంధమైన ఆ నియమములు లేఖనముల సారంశములైయుండినవి. గనుక, సంఘమును నమ్ముచున్నానని విశ్వాస ప్రమాణము ఒప్పుకొనినప్పుడు, సంఘమును గూర్చి బైబిలు బోధిస్తున్న విషయాన్ని అది రూఢిపరచవలెనను తాత్పర్యముగలదైయున్నది. సంఘము దేవుని సంకల్పములను ఈ లోకంలో నెరవేర్చవలెనని దేవుడు దానిని నియమించాడనేది సంఘమును గూర్చిన బైబిలు బోధ యొక్క అత్యంత ప్రాధమికమైన కోణమైయున్నది.

సంఘము యొక్క దైవిక అనుమతి అనే అంశమును మనము అధ్యయనము చేస్తున్న సందర్భంలో, మూడు ముఖ్య విషయాలపై మన దృష్టిని కేంద్రీకరించుదాము. మొదటిగా, సంఘమునకు సంబంధించిన పాత నిబంధన నేపథ్యమును చూద్దాము. రెండవదిగా, యేసు తన ఇహలోక పరిచర్య కాలములో సంఘమును స్థాపించడానికి ఏం చేశాడనే విషయముపై మన దృష్టిని కేంద్రీకరిద్దాము. మూడవదిగా, బైబిలు సంబంధమైన ఈ దృష్టి కోణాలలో గల అంతర్భావములను కొన్నిటిని మనము అన్వేషించుదాము. సంఘమును గూర్చిన పాత నిబంధన నేపథ్యముతో మొదలుపెట్టుదాము, రండి.

## పాత నిబంధన

సంఘమును గూర్చి క్రొత్త నిబంధనలోగల భావము యొక్క వేళ్లు, వాస్తవానికి పాత నిబంధనలో కలవు.

> యేసు ఆరోహణమై తన శిష్యుల మీద పరిశుద్ధాత్మను కుమ్మరించినప్పటి పెంతెకొస్తు దినాన సంఘము ఆరంభమయ్యిందని అనేకులు అనుకుంటారు. కాని ఇది సంఘ స్వభావమును గూర్చిన తప్పుడు అవగాహనయని నేననుకుంటాను. సంఘము పాత నిబంధనలోని దేవుని ప్రజల కొనసాగింపైయున్నదని నేననుకుంటాను. దేవుడు అబ్రాహామును మరియు పాత నిబంధన ప్రజలను పిలిచాడు, గనుక అదే ఆ సంఘమని, సంఘమునకు ఆరంభం ఇదే అని మనము సులభంగా చెప్పుకొనవచ్చు. కాబట్టి సంఘము ఇక్కడ ఆరంభమయ్యింది, మన

> యుగంలో కొనసాగుతున్నది, మరియు పరమావధి వరకు, యేసు తిరిగి ఆకాశమేఘారూఢుడై వచ్చు ఆ దినము వరకు కొనసాగుతుంది.
>
> — డా. రియాద్ ఖాస్సిస్

క్రొత్త నిబంధన ఎక్లేషియ అను గ్రీకు పదమును ప్రయోగిస్తూ, "సంఘము"ను గూర్చి అనేక పర్యాయాలు మాటలాడుచున్నది. కాని ఈ పదము సెప్టుజెంట్ లో నుంచి, అనగా గ్రీకు భాషలోనికి అనువాదం చేయబడిన పాత నిబంధనలో నుంచి సంగ్రహింపబడింది. పాత నిబంధనలో, పోగుచేయబడిన ఇశ్రాయేలు జనాంగమును గుర్తించడానికి ఎక్లేషియ అనే పదము మరియు దీనికి సంబంధించిన హెబ్రీ సహపదము తరచుగా వాడబడుచున్నవి. ఈ విషయాన్ని మనము ద్వితీ 9:10, 31:30, న్యాయా 20:2, 1 రాజులు 8:14, కీర్తనలు 22:22, 25 మరియు ఇంకా అనేక చోట్ల చూడవచ్చు.

క్రొత్త నిబంధనలో సహితం, ఎక్లేషియ అనే పదము సంఘమును సూచించుచుండిన సాంకేతిక పదమయ్యింది, మరియు పాత నిబంధన ఇశ్రాయేలీయుల సమావేశమును సూచించడానికి ఈ పదము ఇంకను వాడబడుతుంది. ఉదాహరణకు, అపొ 7:38లో స్తెఫెను తనను చంపనైయుండిన వారిని ఉద్దేశించి చేసిన ఉపన్యాసములోని ఈ మాటలు మనము చదవగలము:

> సీనాయి పర్వతముమీద తనతో మాటలాడిన దేవదూతతోను మన పితరులతోను అరణ్యములోని సంఘమందు ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే (అపొ 7:38).

ఇచ్చట, సంఘము అని అనువదింపబడిన పదము ఎక్లేషియ అయ్యున్నది, ఇది అతి సామాన్యముగా "సంఘము" అని అనువదింపబడింది. ఇశ్రాయేలీయుల సమావేశము పాత నిబంధన యొక్క సమాన పదము మరియు క్రొత్త నిబంధన సంఘమునకు పుర్వాధికార పదమైయుండినదని ఈ పదము సూచిస్తుంది.

1 పేతురు 2:9లో, పేతురు కూడా సంఘమును పాత నిబంధనలోని ఇశ్రాయేలీయులకు అన్వయింపబడిన పేర్లతో పిలుస్తున్నాడు: ఆయన ఇలా వ్రాసాడు:

> అయితే మీరు . . . ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు (1 పేతురు 2:9).

ఇచ్చట, ఇశ్రాయేలు జనాంగమును గూర్చి తెలియజెప్పుచుండిన అనేక పాత నిబంధన వాక్యభాగాలలో నుంచి పేతురు ఉల్లేఖించి పలికాడు. ఈ రెండు గుంపుల నడుమ ప్రాముఖ్యమైన కొనసాగింపులు ఉన్నాయని సూచిస్తూ, ఆయన ఇశ్రాయేలీయుల ప్రత్యేక పేర్లను, క్రొత్త నిబంధన సంఘమునకు అన్వయించాడు.

> పాత నిబంధనలో ప్రప్రథమమందు ఇశ్రాయేలు జనాంగమునకు ఇవ్వబడిన బిరుదుల యొక్క పరంపరలన్నిటిని పేతురు అన్వయిస్తున్న 1 పేతురు 2వ అధ్యాయం వంటి ఒక మూల పాఠమును గూర్చి మనము ఆలోచించినట్లయితే, వాటిని ఇప్పుడు సంఘమునకు అన్వయిస్తున్నాడని గ్రహిస్తాము: "మీరు రాజులైన

> యాజక సమూహమును, పరిశుద్ధజనమును, మరియు దేవుని సొత్తైన ప్రజలునై యున్నారు." వారు నిజముగా దేవుడు ఇశ్రాయేలు జనాంగమునకిచ్చిన వాగ్దానముల నెరవేర్చియున్నారనియు, ఇదే వారి గుర్తింపైయున్నదని గుర్తుపట్టుచున్నట్టు తమ్మునుతాము ఎంచుకొనవలెననియు, నానా ప్రదేశాలలో ప్రబలంగా ప్రబలియున్న అన్యజనులైన కొన్ని సంఘముల గుంపునకు పేతురు బోధిస్తున్నాడని గమనిస్తాము.
>
> — డా. డెన్నిస్ జాన్సన్

సహజంగానే ఇది, క్రొత్త నిబంధన సంఘం ఖచ్చితంగా ఇశ్రాయేలీయుల పాత నిబంధన సమాపేశముల వంటిదే అయ్యున్నదని చెప్పుట కాదు. అవి సంబంధము గలవైయున్నవి, కాని భిన్నంగా కూడా ఉన్నాయి. రోమా 11వ అధ్యాయంలో, పాత నిబంధన ప్రకారమైన ఇశ్రాయేలీయుల సమాపేశమునకును క్రైస్తవ సంఘమునకును మధ్య గల సంబంధమును గూర్చి చెప్పడానికి పౌలు రెండు రూపకాలంకారములను ప్రయోగించాడు: పిసుకబడిన పిండి ముద్ద, మరియు ఒలీవ చెట్టు.

రోమా 11:16లో పౌలు ఏమని వ్రాస్తున్నాడో ఒకసారి చూడండి:

> ముద్దలో మొదటి పిడికెడు పరిశుద్ధమైనదైతే, ముద్దంతయు పరిశుద్ధమే; వేరు పరిశుద్ధమైనదైతే, కొమ్మలును పరిశుద్ధములే (రోమా 11:16).

మొదటిగా, పాత నిబంధన సమాపేశము క్రొత్త నిబంధన సంఘము చేయబడిన అదే ముద్ద యొక్క ప్రథమ ఫలమైయుండినదని పౌలు చెప్పాడు.

లేవీయ 23:17 ప్రకారం ఇశ్రాయేలీయులు దేవునికి పిండి గల రొట్టెల ప్రథమ ఫలము అర్పణము తేవలెను. ప్రథమ ఫలములు వేరైన కోత కావు. అవి కోత అంతటిలోని భాగం, గనుక కోత అంతటికి ప్రతినిధియై యుండినవి. కాబట్టి, ఇశ్రాయేలు జనాంగము మరియు క్రొత్త నిబంధన సంఘము అదే పిండిముద్దలో నుంచి తలెత్తాయని పౌలు చెప్పినప్పుడు, ఇశ్రాయేలు ప్రజలు మరియు క్రొత్త నిబంధన క్రైస్తవులు ఒకే వ్యవస్థలోని, దేవుని ఒకే ప్రజలలోని, ఒకే సంఘములోని భాగమైయుండిరని ఆయన సూచించాడు.

రెండవదిగా, పాత నిబంధన సమాపేశము చెట్టు యొక్క వేరై యుండినదనియు, క్రొత్త నిబంధన సంఘము అదే చెట్టు యొక్క కొమ్మలైయుండినవనియు పౌలు చెప్పాడు. పౌలు వాస్తవానికి ఈ సాదృశ్యమును తరువాతి అనేక వచనాలలో విస్తృతంగా వివరించాడు. ఆయన యుగముల యందంతటి సంఘమును సాగుచేయబడిన ఒలీవ చెట్టుతో పోల్చాడు. పాత నిబంధన సంఘము, ప్రాథమికంగా యూదులుగలదై యుండినది, మరియు చెట్టు యొక్క టోకు వస్తువై యుండినది: వేర్లు, కాండము, మరియు అనేక కొమ్మలు. అన్యజనులైన క్రైస్తవులు ఈ చెట్టునకు అంటుకట్టబడిన అడవి ఒలీవ కొమ్మలైయుండిరి. ఇదే విషయాన్ని, అన్యజనులైన క్రైస్తవులు యూదు సంఘమునకు అంటుకట్టబడిరని సామాన్యంగా చెప్పుకొనవచ్చు. గనుక, పౌలు రోజుల్లోని సంఘములో యూదులు మరియు అన్యజనులు సభ్యులై యుండినప్పటికిని, సంబంధిత కాండము మరియు వేర్లు పాత నిబంధన యందంతటను కాలము దొర్లిపోయిన ఒకే చెట్టుపై యుండినవి. అవును, ఈ క్రొత్త చెట్టు అనేక కోణాల్లో భిన్నమైనదైయున్నది. అది

మెరుగుపరచబడి, బలముగా కట్టబడింది. కాని అది ఇంకను అదే చెట్టైయున్నది. అదే విధంగా, పాత నిబంధన సంఘము మెరుగుపరచబడి, బలముగా కట్టబడింది. వీరు ప్రాముఖ్యమైన విధానాలలో భిన్నమైనవారై యున్నారు, మరియు ఎదుగుదలలోని విభిన్న దశలకు వీరు ప్రతినిధులైయున్నారు. కాని ఇంకను అదే సంఘమైయున్నారు.

పాత నిబంధన నేపథ్యం దృష్ట్యా, సంఘము యొక్క అనుమతిని గూర్చి మనము తెలుసుకున్నాము గనుక, యేసు తన సంఘమును పాత నిబంధన సంఘముపై ఆధారపడిందే కాని మెరుగుపరచబడి ఉన్నత స్థితికి చేరుకొను విధానములో ఎలా కట్టాడో ఇప్పుడు చూద్దాము.

## యేసు

యేసు అరిదెంచినప్పుడు, ఆయన యొక్క ఇహలోక పరిచర్య లోకమంతటిపై మరియు దేవుని ప్రజలపై గంభీరమైన ప్రభావాన్ని చూపించినదనే విషయాన్ని ఎవరూ కాదనలేరు. యేసు పాత క్రమమును, దానికి సంబంధించిన పాత సంఘముతో సహా సామాన్యంగా శాశ్వతీకరించలేదని దేవశాస్త్ర పండితులు అనేక మంది గుర్తించడం సహేతుకమైయున్నది. అదే సమయంలో, యేసు మొత్తానికే నూతనమైనదై యుండిన సంఘమును స్థాపించలేదని గుర్తించడం కూడా ముఖ్యమే. ఆయన సంఘం పాత నిబంధన సంఘముతో గొప్ప కొనసాగింపుగలదైయున్నది.

యేసు సంఘమును ఎక్లేషియ అనే పేరుతో మూడు సందర్భాలలో మాత్రమే పేర్కొన్నట్టు సువార్తలలో గ్రంథస్తం చేయబడియున్నది. వాస్తవానికి, ఎక్లేషియ అనే పదం ఈ సందర్భాలలో మాత్రమే మత్తయి, మార్కు, లూకా లేదా యోహాను సువార్తలలో కనిపిస్తుంది. ఈ మూడు వాక్యభాగములు మత్తయి వ్రాసిన సువార్తలో ఉన్నాయి: ఒక సారి 16:18లోను, రెండు సార్లు 18:17లోను కలవు. ఈ రెండింటిని మనము జాగ్రత్తగా పరిశీలన చేద్దాము.

మత్తయి 16:18లో యేసు పలికిన మాటలు ఇలా ఉన్నాయి:

> **. . . నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు (మత్తయి 16:18).**

ఇచ్చట కట్టుదును అని అనువదించబడిన ఒయికోడొమియా అనే గ్రీకు పదము, ఏదైనా మొత్తంగా క్రొత్తదైయున్న దానిని కట్టుటను సూచింపవచ్చు, లేదా అది వరకే ఉన్నదానిని పునఃనిర్మించుట లేదా పునరుద్ధరించుటను సూచింపవచ్చు. ఆయన భావమేమైయుండినదో యేసు సువిదితంగా చెప్పనప్పటికిని, మనము ఇదివరకే రోమా 11లో చూచిన పౌలు బోధ, యేసు పాత నిబంధన సంఘమును పునఃనిర్మించుచు దానిని పునుద్ధరించుచుండెనను దృష్టికోణాన్ని మనము ఎంపికచేసుకొనునట్లు మనలను ఉన్ముఖులను చేస్తుంది.

మత్తయి 18:17లోని యేసు మాటలలో సందిగ్ధత తక్కువగా ఉన్నది. ఆయన ఏమని చెప్పాడో వినండి:

> **అతడు వారి మాటయు విననియెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము; అతడు సంఘపు మాటయు విననియెడల, అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను ఎంచుకొనుము (మత్తయి 18:17).**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ వచనములో యేసు సంఘ క్రమశిక్షణ గూర్చి మాటలాడుచుండెను. మారుమనస్సు నొందనొల్లనివాడు సంఘము లేదా సమావేశము యెదుటకు తేబడవలెననేది ఆయన ఇచ్చిన హెచ్చరిక. యేసు పరిచర్య యొక్క ఆదిమ సందర్భములో, అప్పుడుండిన ఒకే ఒక్క సంఘము, ఆ ప్రాంతమందంతటను చెదిరిపోయి యుండిన యూదుల సమాజమందిరములు, మరియు యెరూషలేములోని దేవాలయములై యుండినవి. ఇవి ప్రత్యేకంగా ఇశ్రాయేలీయుల సమావేశముల యొక్క పాత నిబంధన రూపములై యుండినవి, అట్లయినను యేసు వాటిని "సంఘము" అనే సంబోధించాడు.

వివాదములు మామూలుగా పెద్దలు, యాజకులు మరియు న్యాయాధిపతుల చేత — న్యాయము తీర్చు కార్యభారము నిమిత్తమై నియామకము చేయబడి, సమావేశమునకు ప్రతినిధులై యుండినవారి చేత — పరిష్కరింపబడవలెనని పాత నిబంధన ప్రకారం కోరబడినది. ఈ విషయాన్ని మనము నిర్గమా 18వ అధ్యాయం, మరియు ద్వితీ 1వ మరియు 19వ అధ్యాయములలో చూడవచ్చు. తన శ్రోతలు వారి వివాదములను ఇశ్రాయేలీయుల సమావేశముల లోపలే పరిష్కరించుకొనుట వారి కర్తవ్యమైయున్నదని వారికి జ్ఞాపకం చేస్తూ, ఈ నియమమును యేసు తన కాలమందు నిర్ధారించాడు. కాని ఆయన మాటలు తన సొంత సంఘానికి, ఆయన అదివరకు మత్తయి 16లో పేర్కొనిన దానికి వర్తింపవలెననేది కూడా యేసు తాత్పర్యమైయుండినది. అందుచేత మత్తయి యేసు మాటలను మన కొరకు గ్రంథస్థం చేశాడు. గమనిస్తున్నారా ప్రియులారా, యేసు మరియు మత్తయి మనస్సులలో, పౌలు మనస్సులో ఉండినట్లే, క్రొత్త నిబంధన సంఘం ఇశ్రాయేలీయుల పాత నిబంధన సమావేశముల అభివృద్ధియై యుండినది. యేసు ఇశ్రాయేలీయుల స్థానంలో సంఘమును ఉంచుటకు రాలేదు; ఇశ్రాయేలును క్రొత్త నిబంధన సంఘ రూపములో కాపాడి సంరక్షించుటకును, దానిని పునరుద్ధరించుటకును ఆయన వచ్చాడు.

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన సంఘముల మధ్య గల కొనసాగింపును మనము చూచునప్పుడు, ఈ రెండు సంఘములను ఒక్కచోట కలుపడానికి యేసు వహిస్తున్న ప్రధాన పాత్రను గుర్తించడం ముఖ్యము.

మొదటిది, స్థూలంగా చెప్పదలచినట్లయితే, యేసు, దేవుడు ఇశ్రాయేలీయులకు చేసిన వాగ్దాన నెరవేర్పైయున్నాడని క్రొత్త నిబంధన నివేదించుచున్నది. రోమా 8:1-4 మరియు గలతీ 3:16-29లో మనము గమనిస్తున్నట్టు, యేసు, దేవుని నిబంధనను పాటిస్తూ, దేవుడు అబ్రాహాము మరియు మోషేకు వాగ్దానం చేసిన సకలాశీర్వాదములను స్వాస్థ్యంగా సంపాదించుకొను విశ్వాసపాత్రుడైన ఇశ్రాయేలీయుడైయున్నాడు. లూకా 1:32 మరియు అపొ 2:31-33 ద్వారా మనము తెలుసుకొనుచున్నట్టు, ఆయన దావీదు సింహాసనమును పునరుద్ధరించి ఇశ్రాయేలు మరియు యూదా దేశములను పరిపాలించు దావీదు కుమారుడైయున్నాడు. యేసు గతంలో తెగదెంపులు చేసికోలేదు. ఆయన పాత నిబంధన సంఘమునకు సమాప్తమైయున్నాడు, దాని సంపూర్ణమైన సభ్యుడు మరియు పరిచారకుడునై యున్నాడు.

రెండవదిగా, యేసు క్రొత్త నిబంధన సంఘ స్థాపకుడైయున్నాడు, విఫలమగుచుండిన పాత నిబంధన సంఘమును పూర్తిగా క్రొత్త నిబంధన సంఘముగా మార్చివేసిన పునరుద్ధరణ మరియు వినూత్నమును తెచ్చినవాడైయున్నాడు. ఆయన సంఘమునకు శిరస్సు అని లేఖనము ఎఫెసీ 5:23 మరియు కొలొ 1:18లో చాటిచెప్పుతుంది. ఆయన సంఘమునకు పెండ్లి భర్తయని లేఖనము ఎఫెసీ 5:22-23 మరియు ప్రకటన 19:1-10లో చెబుతుంది. మత్తయి 28:18-20 ప్రకారం, సంఘము ఆయన

యొక్క ప్రాతినిధ్య అధికారమును పొందునట్లు యేసు తానే నియమిస్తాడు. యేసు సంఘమును ప్రేమిస్తున్నాడు, దానిని అమోదిస్తున్నాడు మరియు దానికి అధికారమిస్తున్నాడు.

> పాత నిబంధన సంఘము, యేసుతో కలిగియున్న సంబంధం యొక్క సారమైయున్నది, ప్రధాన కేంద్రమైయున్నది, సరిగ్గా క్రొత్త నిబంధన సంఘం యేసుతో కలిగియున్నటువంటి అదే సంబంధమైయున్నది. కొందరు క్రైస్తవులకు, పాత నిబంధన సంఘము అనే పదజాలము వింతైనదిగా ఉంటుంది. సంఘము అపొ 2వ అధ్యాయంలో పేర్కొనబడినట్టు పెంతెకొస్తు దినాన ఉద్భవించిందని మనము అనుకొనవచ్చు. కాని, సంఘమును దేవుడు ఒక నిబంధనను స్థాపించుకొనిన దేవుని ప్రజలుగా ఉన్నారని, మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కార్యము ద్వారా దేవుడు విమోచించిన దేవుని ప్రజలైయున్నారని మనము అనుకున్నట్లయితే, పాత నిబంధన సంఘము దేవుడు ఒకానొక దినాన మెస్సీయ వచ్చినప్పుడు నెరవేర్చు రక్షణ నిమిత్తము ఆయన వైపు చూచుచుండు సామాన్య విశ్వాసుల శరీరమవుతుంది. కాబట్టి పాత నిబంధన సంఘము దేవుని కృప, చిందింపబడిన దేవుని రక్తము, అనగా కలువరి గిరి సిలువపై యేసు క్రీస్తు చిందించిన రక్తమునందు నమ్మకముంచింది. పాత నిబంధన క్రైస్తవులు, పాత నిబంధన విశ్వాసులు, పాత నిబంధన సంఘ సభ్యులు మన ప్రభువైన యేసు క్రీస్తు చేత నెరవేర్చబడిన కార్యము కొరకు ఎదురు చూస్తున్నారు. సర్వశక్తిమంతమైన, మరియు వారి పాపములు క్షమింపబడి, దేవునితో సమాధానపరచబడినవారై యుండునట్లు దేవుడనుగ్రహించు అనర్హమైన కృప మరియు కనికరములో వారు నమ్మకముంచారు. కాబట్టి, ఇచ్చట ప్రధానాంశంలో, పాత నిబంధన విశ్వాసి మరియు పాత నిబంధన సంఘం యొక్క సంబంధం, వారు దేవునితో కలిగియున్న సంబంధం, సరిగ్గా క్రొత్త నిబంధన విశ్వాసులు మరియు క్రొత్త నిబంధన సంఘం వలె, మనము దేవునితో కలిగియున్న అదే సంబంధమైయున్నది.
>
> — డా. శామ్యూల్ లింగ్

ఇంత వరకు, దాని పాత నిబంధన నేపథ్యం మరియు యేసు యొక్క ఇహలోక పరిచర్య కోణంలో సంఘము యొక్క అనుమతిని గూర్చి మనము నేర్చుకున్నాము. ఇప్పుడు, పేర్కొనబడిన విషయాలలో గల అంతర్భావములను చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము.

## అంతర్భావములు

క్రొత్త నిబంధన సంఘమును యేసు, పాత నిబంధన ఇశ్రాయేలు యొక్క పునరుద్ధరణ మరియు అభివృద్ధిగా అభిషేకించాడని మనము అర్థం చేసుకున్నప్పుడు, పాత నిబంధనలోని ఇశ్రాయేలు మరియు క్రొత్త నిబంధనలోని క్రైస్తవ సంఘమునకు మధ్య పునాదిపూర్వకమైన కొనసాగింపు ఉన్నదనేది ఒక ముఖ్య అంతర్భావమైయున్నది. ప్రయోగాత్మక స్థాయిలో, క్రొత్త నిబంధనలోని దేవుని ప్రజల సమాజము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దాని పాత నిబంధన మూలములను ప్రతిబింబించవలెనని మనము ఆశించాలి. సహజంగానే, కొన్ని విషయాలు భిన్నంగా ఉన్నాయి, గనుక ఈ మార్పులను సూచించడానికి క్రొత్త నిబంధన తగుమాత్రం జాగ్రత్త వహిస్తుంది. అయితే సంఘము దాదాపుగా ఇశ్రాయేలు వలెనే ఉన్నదని కూడా క్రొత్త నిబంధన బోధించుచున్నది.

మనము కొనసాగింపునకు సంబంధించిన విషయాలన్నిటినీ పేర్కొనడానికి అవి మరీ ఎక్కువగా ఉన్నాయి. కాని వాటిలో ముఖ్యంగా మూడింటిని స్పష్టంగా పేర్కొనడానికి సమయం తీసికొనడం వృథా ప్రయాస కాదు. మొదటిది, పాత నిబంధన సంఘం మరియు క్రొత్త నిబంధన సంఘం మధ్య ఉద్దేశమును గూర్చిన గొప్ప కొనసాగింపు ఉన్నది.

## ఉద్దేశము

దేవశాస్త్ర పండితులు ప్రపంచ చరిత్రను తరచుగా మూడు దశలుగా క్రోడీకరిస్తారు: సృష్టి, పతనము మరియు విమోచనము. సృష్టి దశలో, ఆదికాండము 1వ మరియు 2వ అధ్యాయంలో వర్ణింపబడినట్టు, దేవుడు ఈ లోకమును, చెట్లను, జంతువులను, మరియు మానవులను సృజించాడు. లోకంలోని ఒక ప్రత్యేక భాగంలో, ఆయన ఏదెను తోటను ఏర్పాటుచేశాడు. దేవుని విధాయకమైన ఆదేశాలను అనుసరిస్తూ, భూమిని నింపించి దానిని లోపరచుకుంటూ, దానిని ఏదెను తోట వలె, దేవుని పరిశుద్ధ, ప్రత్యక్షపరచబడు సన్నిధికి తగిన చోటుగా చేయడం మానవుని బాధ్యతయై యుండినది.

పతనము దశలో, ఆదికాండము 3వ అధ్యయములో గ్రంథస్థం చేయబడిన వివరము ప్రకారం, మానవ జాతి దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసింది ఏదెను తోటలో నుండి వెలివేయబడింది. మానవుడు పాపములో పతనమైనప్పుడు, సకల సృష్టి దుర్నీతిమయమయ్యింది. పౌలు దీనిని రోమా 8:20-22లో వివరించాడు.

మిగతా చరిత్ర విమోచన దశకు సంబంధించింది, ఈ దశలో దేవుడు మానవుని పరిపూర్ణమైన స్థితికి పునరుద్ధరించు కార్యము చేయుచున్నాడు, మరియు మానవాళి ద్వారా సృష్టిజాలమంతటిని దాని ప్రాచీన కాలములోని దశకు పునరుద్ధరించుచున్నాడు. అంతిమ దశలోని విమోచన కాలము, మనము యెషయా 65:17 మరియు యెషయా 66:22లోను, 2 పేతురు 3:13లోను, ప్రకటన 21:1లోను చదువుచున్నట్టు, క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమియు సృజింపబడినదై యుంటుంది. మానవాళి మరియు సృష్టిజాలము యొక్క ఈ విమోచన పాత మరియు క్రొత్త నిబంధనలలో ఎల్లప్పుడు దేవుని సంఘము యొక్క ఉద్దేశమై యుండినది.

ఆధునిక ప్రపంచంలో, సృష్టిని పునరుద్ధరించాలను లక్ష్యం దిశగా సంఘం యింకా పెనుగులాడుతూనే ఉన్నది. క్రొత్త నిబంధన బోధల ప్రకారమైన ప్రాధాన్యతలను అనుసరిస్తూ, క్రీస్తు నొద్దకు వచ్చు ప్రతి ఒక్కడు విమోచన యొక్క అంతిమ దశకు చేర్చు ఒక మెట్టుకు ప్రతినిధిగా నిలుస్తున్నాడని ఎరిగినవారమై, ఈ కార్యమును మనము ప్రాథమికంగా సువార్తను ప్రకటించుట ద్వారా నెరవేర్చవచ్చు. మన పొరుగువారికి క్రీస్తు ప్రేమను చూపిస్తూ, దేవుని మహిమ, ఘనత మరియు స్వభావము ప్రతిబింబించబడునట్లు మన చుట్టూర ఉన్న సంస్కృతులను మారుస్తూ, ఈ లోకంలో నిజ క్రైస్తవులముగా జీవించడం ద్వారా కూడా మనము దీనిని చేయవచ్చు. ఆయన మన విమోచన కార్యమును పూర్తిచేయడానికి యేసు తిరిగి వచ్చు ఆ దినము కొరకు నిరీక్షిస్తూ, ప్రార్థించడం ద్వారా దీనిని చేయవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని ప్రజలతో కూడిన ఈ రెండు సమాపేశములు కూడా విశ్వాసులు మరియు అవిశ్వాసులతో కూడినవైయున్నవనేది, పాత నిబంధన సంఘం మరియు వర్తమాన యుగమందలి క్రొత్త నిబంధన సంఘం మధ్యగల కొనసాగింపు గూర్చిన రెండవ విషయమైయున్నది.

## విశ్వాసులు మరియు అవిశ్వాసులు

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలో, దేవుని సంఘం ఎన్నడును పరిపూర్ణమైనదై యుండలేదనే విషయాన్ని జ్ఞాపకముంచుకొనండి. పాత నిబంధనలో, ప్రాచీన ఇశ్రాయేలీయులు కొందరు దేవుని యెడల విశ్వసనీయమైనవారై యుండి దేవుని దీవెనలు పొందారు. కాని ఇతరులనేకమంది అవిశ్వాసంతో దేవునికి విరోధంగా తిరుగుబాటుచేసి, దేవుని శాపములకు గురయ్యారు. ఈ వివరమును మనము పాత నిబంధన యందంతటను చూడవచ్చు, కాని లేవీయ 26వ అధ్యాయం మరియు ద్వితీ 27-30 అధ్యాయముల వంటి వాక్యభాగాలలో మానము గమనించుచున్న దేవుని నిబంధన ఆశీర్వచనములు మరియు శాపముల సారంశములలో అది అతి స్పష్టంగా ఉంటుంది.

యేసు అనుచరుల సమాపేశం, అనగా క్రొత్త నిబంధన సంఘమును గూర్చి కూడా ఇదే విషయం నిజమైయున్నది. నేటి మన సంఘాలలో అవిశ్వాసులు ఎల్లప్పుడు విశ్వాసులతో కూడా కలిసియుంటున్నారు. ఉదాహరణకు, అపొస్తలులలో యూదా అవిశ్వాసియై యుండెను. ఈ సంగతి యోహాను 6:70, 71లో నిర్దిష్టంగా చెప్పబడింది, మరియు క్రీస్తును అప్పగించిన సందర్భములో సహితం దీనిని మనము చూడవచ్చు. సంఘము యొక్క మిశ్రితమైన స్వభావం ప్రకటన గ్రంథం 2 మరియు 3 అధ్యాయాలలోని సంఘాలకు వ్రాయబడిన సందేశాలలో కూడా విదితమవుతుంది. సంఘములోని యథార్థమైన విశ్వాసులు జయించువారై యుందురని ప్రకటన గ్రంథములోని ఈ అధ్యాయాలు తెలుపుతున్నాయి. కాని జయించనివారు వారి అవిశ్వసనీయమైన హృదయాలను బట్టబయలు చేసుకుంటారని కూడా ఈ అధ్యాయాలు హెచ్చరిస్తున్నాయి. 1 యోహాను పత్రికలోని ఎక్కువ శాతం, సంఘములోని యథార్థమైన మరియు అబద్ధికులైన విశ్వాసుల మధ్య గల తేడాలను వివేచించుచున్న విషయానికి అంకితం చేయబడింది. దీనికి మించి, సంఘములోని అబద్ధ బోధకులను గూర్చి అనేక ఇతర వాక్యభాగాలు హెచ్చరిస్తున్నాయి, లేదా వారి విశ్వాసం యథార్థమైనదని రుజువు చేసికొనుటకుగాను, అంతము వరకు దానిని గట్టిగా హత్తుకొని యుండువారిని ప్రోత్సహిస్తున్నాయి.

2 కొరింథీ 13:5లో, పౌలు ఈ సత్యమును గుర్తిస్తున్నాడు, గనుక విశ్వాసులు దీనిని గూర్చి తలపోయవలసిందని ప్రోత్సహిస్తున్నాడు. ఆయన వ్రాసిన మాటలను వినండి:

> మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి. మీరు భ్రష్టులు కానియెడల, యేసు క్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా? (2 కొరింథీ 13:5)

సంఘ సభ్యత్వము, బాప్తిస్మము, మరియు విశ్వాసమును గూర్చిన నమ్మదగిన ఒప్పుకోలు, యేసు క్రీస్తునందలి రక్షణార్థమైన విశ్వాసమునకు ఖచ్చితమైన సంకేతాలు కావనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పౌలు ఆశించాడు. క్రీస్తును ఎన్నడును యథార్థముగా విశ్వసించనివారు సహితం వీటిని పాటించగలరు. గనుక, సంఘ సభ్యులు తమ్మునుతాము పరీక్షించుకొనవలెననియు, వారు తమ

రక్షణార్థమై క్రీస్తును యథార్థంగా నమ్ముతున్నారనే విషయాన్ని రూఢిపరచుకొనవలెననియు పౌలు వారిని ప్రోత్సహించాడు.

సహజంగానే, మానవులముగా మనము మరొకరి హృదయములో ఏమున్నదో, ఆ హృదయం పరిస్థితేమిటో తెలిసికొనజాలము. మనము అవతలి వ్యక్తి యొక్క చర్యలను మాత్రమే చూడగలము, మాటలు మాత్రమే వినగలము. గనుక, ఎవరు యథార్థమైన విశ్వాసులో ఖచ్చితంగా చెప్పడం తరచుగా అసాధ్యం. కాని మన సంఘ సభ్యులలో అవిశ్వాసులు ఉండవచ్చుననే ఎరుక మనలను మనము మరియు సంఘములోని ఇతరులను దృష్టించు తీరుపై ప్రభావం చూపుతుంది. వారు ఎవరయ్యిందీ మనకు తెలియకపోయినప్పటికిని — ఇంకను క్రీస్తునందు విశ్వాసముంచనివారిని రక్షించునట్లు మనము సంఘమంతటికి సువార్తను బోధిస్తూ ప్రకటించుచునే యుండవలెననే విషయాన్ని మనము జ్ఞాపకముంచుకొనవలెను. సంఘములో యింకను దేవుని వెదకుచున్నవారిని మనము స్వాగతించవలెను, వారు క్రీస్తునందు విశ్వాసముంచనప్పటికిని, ఆరాధనలకు హాజరగు విషయంలో వారిని నిరుత్సాహపరచకూడదు. సంఘములో సుదీర్ఘ కాలంగా సభ్యులైయున్న వారి మధ్య సహితం, విశ్వాసం మరియు పరిపక్వత విషయంలో విశాలమైన వైవిధ్యం ఉంటుందని ఎరిగినవారమై, ఇతరుల యెడల మనము సహనము ప్రదర్శించవలెను.

ఈ సంఘాలు దేవుని యెడల నిర్వర్తించవలసియున్న ఒకే విధమైన కర్తవ్యములు కలిగియుండినవనేది, పాత నిబంధన సంఘం మరియు క్రొత్త నిబంధన సంఘం కొనసాగింపు మధ్యగల మూడవ విషయమైయున్నది.

### బాధ్యత

దేవుని ప్రేమిస్తూ, ఆయన రాజ్యమును ప్రపంచమందంతటను వ్యాపింపజేస్తూ, ఆయనకు మహిమ తేవలెనను బాధ్యత రెండు నిబంధనలకు సంబంధించిన దేవుని ప్రజలకు అప్పగింపబడింది. దేవుని యెడల కలిగియుండాల్సిన ప్రేమకు సంబంధించినంత వరకు, పాత నిబంధన సంఘము దేవునిని హృదయాంతరాళములో నుంచి ప్రేమించాలనియు, ఆయన ధర్మశాస్త్రమునకు హృదయపూర్వకంగా లోబడాలనియు ద్వితీ 6:5, 6 బోధించాయి.

అదే విధంగా, దేవుని ప్రేమించాలనియు, ఆయన ధర్మశాస్త్రమునకు హృదయపూర్వకంగా లోబడాలనియు క్రొత్త నిబంధన సంఘానికి సహితం పిలుపు ఇవ్వబడింది. మత్తయి 22:37లో బోధింపబడినట్లు, దేవుని యెడల హృదయపూర్వకమైన ప్రేమ కలిగి యుండవలెననేది ధర్మశాస్త్రములోని ఆజ్ఞలన్నిటిలో గొప్పదైయున్నది. 1 యోహాను 5:3 బోధిస్తున్నట్టు, దేవుని హృదయపూర్వకంగా ప్రేమించినప్పుడు, సహజంగానే ఆయన ఆజ్ఞలన్నిటికిని హృదయపూర్వకంగా లోబడుదుము.

> **క్రొత్త నిబంధన సంఘం పాత నిబంధనలోని ధర్మశాస్త్రమును పాటించవలసిన అవసరమున్నదా అనేది ప్రజలు తరచుగా అడుగుచుండు ప్రశ్నలలో ఒకటైయున్నది. అవును, పాటించవలెను మరియు లేదు. పాటించవలసిన అవసరం లేదు అనేది ఎటువంటి సందిగ్ధమైననులేని జవాబైయున్నది. పాత నిబంధన ధర్మశాస్త్రములోని నిర్దిష్టమైన కొన్ని కట్టడలు మన నిమిత్తము తొలగించబడినవి కాబట్టి వాటిని పాటించనవసరం లేదు. మన మగ పిల్లలకు సున్నతి చెయ్యించనవసరం లేదు. సంవత్సరానికి మూడు సార్లు మనము**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవాలయమును సందర్శించవలసిన అవసరం లేదు. ఇలా అవసరములేదు అనే జాబితాలో చాలా విషయాలను చేర్చవచ్చు. వాస్తవానికి, అపొ 15వ అధ్యాయంలో గ్రంథస్థం చేయబడినట్టు, ఆ నాటి మహా సభలో జరిగిన చర్చ దీనిని గూర్చే. ఏది ఏమైనా, పాత నిబంధనలోని ధర్మశాస్త్రము యొక్క తాత్పర్యమేమైయున్నది? దేవుని గుణశీలము మరియు స్వభావమును, మరియు మనము పంచుకోవలెనని కోరబడిన గుణశీలము మరియు స్వభావమును తోరా అనగా ధర్మశాస్త్రము బయలుపరచుననే అవగాహన చొప్పున, అవును, తోరా నేడు సహితం వర్తిస్తుంది. ఈ విషయాన్ని నీవు పౌలు పత్రికలలో గమనించావని నేననుకుంటున్నాను. పౌలు తన పాఠకులకు ఇలా చెబుతున్నాడు. "లేదు, మీరు స్వతంత్రులు. మీరు వీటన్నిటిని అనుసరించవలసిన అవసరం లేదు. మీరు స్వతంత్రులైయున్నారు గనుక, సహజంగానే, మీరు దొంగిలరు, అబద్ధమాడరు, దురాశగలవారైయుండరు, వ్యభిచరింపరు." అలాగైతే, మన రక్షణ నిమిత్తము క్రైస్తవులు తోరాను పాటించవలసిన అవసరం ఉన్నదా? నిరపేక్షంగా, లేదు. కాని ఉచితముగా రక్షింపబడితిమి గనుక, మనము దేవుని జీవితమును పంచుకొని కనుపరచవలసియున్నదా? అవును.

— డా. జాన్ ఆస్వాల్ట్

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలోని దేవుని ప్రజలు దేవుని రాజ్యమును వ్యాపింపజేయవలసినవారై యుండిరనే విషయాన్ని గమనించండి. ఆది 17:4లో, అబ్రాహాము అనేక జనములకు తండ్రియగునని దేవుడు వాగ్దానం చేసాడనే విషయాన్ని పాత నిబంధన సంఘము ఎరిగియుండెను. రోమా 4:13లో పౌలు బోధిస్తున్నట్టుగా, వారు దేవుని రాజ్యమును విశ్వాసము ద్వారా లోకమందంతటను వ్యాపింపజేయునట్లు ఈ వాగ్దానము వారిని బాధ్యులనుగా చేయుచున్నదని పాత నిబంధన సంఘము ఎరిగియుండెను. అదే విధంగా, సకల సృష్టికి సువార్తను ప్రకటించడం ద్వారా క్రొత్త నిబంధన సంఘము ఈనాడు సహితం ఈ ప్రణాళికను అమలుచేయుచునేయున్నది. మత్తయి 28:19 ప్రకారం యేసు తన సంఘానికి ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు:

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి (మత్తయి 28:19).

దేవుని మహిమపరచుట, పాత నిబంధన ఇశ్రాయేలు మరియు క్రొత్త నిబంధన సంఘము చేత పంచుకొనబడిన మూడవ కర్తవ్యమైయుండినది. పాత నిబంధన సంఘం విషయములో, మనము దీనిని కీర్తనలు 86:12, కీర్తనలు 115:18లో, మరియు అపొ 17:24-28 వంటి పాత నిబంధన ప్రపంచమును గూర్చిన క్రొత్త నిబంధనలోని వర్ణనలయందును చూడవచ్చు. ఆది 1:27 బోధిస్తున్నట్టుగా, మనము దేవుని స్వరూపమందు సృజింపబడితిమనే వాస్తవము చేత కూడా ఇది సూచింపబడుతుంది. పాత నిబంధన ప్రపంచంలో, ప్రజలు రాజులను ప్రేమింపవలెనని, వారికి లోబడవలెనని మరియు వారిని మహిమపరచవలెనని రాజుల ప్రతిమల రూపములు వారికి జ్ఞాపకం చేయుచుండినవి. దేవుని రూపములుగా, మానవులు ఆయనకు మహిమ తెచ్చునట్లు రూపొందింపబడియున్నారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అదే విధంగా, క్రొత్త నిబంధన సంఘము సహితం దేవునికి మహిమ కలుగజేయవలెను. ఈ విషయం 1 కొరింథీ 10:31, 1 పేతురు 4:11 మరియు ఇంకా అనేక ఇతర వాక్యభాగాలలో కూడా బోధింపబడియున్నది.

దేవుడు సంఘముపై మోపుచుండు బాధ్యతలు భారమైనవి కావు — మనము క్రీస్తునందున్నప్పుడు అసలే భారమైనవై యుండవు. మనము మన సొంత యోగ్యతనుబట్టి దేవుని సముఖంలో నిలువబడవలసియున్నట్లయితే, మన కర్మముల భారము క్రింద మనము నలిగిపోదుము. కాని క్రీస్తునందు, సంఘములోని యథార్థపరులైన క్రైస్తవులు శిక్షావిధి నుంచి స్వతంత్రులైయున్నారు, విఫలము విషయమై నిర్భయంగా ఉంటూ, దేవుని రాజ్య వ్యాప్తి కొరకు శ్రమిస్తున్నారు, ఆయన శాసనములను పాటిస్తున్నారు, ఆయనకు మహిమ తెచ్చుచున్నారు. వాస్తవానికి, చివరకు మన విజయం నిశ్చయం. తాత్కాలిక అవరోధాలను మనము ఎదుర్కొనవచ్చు, అట్లయినప్పటికిని ఆపజాలని దేవుని విజయం దిశగా చరిత్ర ముందుకు దూసుకుపెళ్తూనే ఉంది. ఇదంతా సంఘము ద్వారా సంభవిస్తుంది. కాబట్టి, మనము ఎంత ఎక్కువ విధేయులమై యుంటామో —ఎంత ఎక్కువగా మన కర్తవ్యములను నిర్వహిస్తుంటామో — అంత త్వరితంగా దేవుడు మహిమగల తన రాజ్యమును ప్రవేశపెట్టును.

సంఘం, క్రొత్త నిబంధనలో యేసు ఆమోదించిన శరీరముగా పాత నిబంధనలో దాని ఆరంభ దశల గుండా అభివృద్ధి చెందిన విధానాన్ని గమనించడం ద్వారా, సంఘం దేవుని చేత సంపూర్తిగా అనుమతింపబడిందనే సంగతి స్పష్టమవుతుంది. సంఘం నిలిచియుండాలని దేవుడు కోరుచున్నందునుబట్టియే, మరియు అది ఆయన సంకల్పములకు ప్రయోజనపడుతుంది గనుక సంఘం తన ఉనికి కలిగి యుంటున్నది. ఇది మానవుని ఆవిష్కరణ కాదు. ఇది బైబిలు సంబంధమైన మతము యొక్క అవినీతి కాదు. ఇది క్రీస్తు యొక్క పెండ్లికుమార్తె మరియు ఆయన శరీరమై యుండి, దేవుని చేత ప్రేమింపబడుతుంది, మరియు ఆయన సేవ మరియు మహిమార్థమై ప్రతిష్ఠింపబడియున్నది.

సంఘము దేవుని చేత అనుమతింపబడిందనే అవగాహనను మనస్సులో ఉంచుకొని, ఇక రెండవ ముఖ్యాంశాన్ని చూద్దాము: సంఘము పరిశుద్ధమైనదైయున్నదనే వాస్తవము.

## పరిశుద్ధమైన

పరిశుద్ధతను గూర్చిన ఆలోచనలను సూచించడానికి బైబిలు యందంతటను, అనేక విభిన్నమైన పదములు ప్రయోగింపబడినవి. క్రొత్త నిబంధనలో, సంఘము పరిశుద్ధమైనదైయున్నది లేక, పరిశుద్ధపరచబడినదైయున్నదని వర్ణింపబడింది. మరియు సంఘములో భాగమైయున్న ప్రజలు, పరిశుద్ధులని పిలువబడ్డారు. పరిశుద్ధమైన, పరిశుద్ధపరచబడిన మరియు పరిశుద్ధులు అనే ఈ మూడు పదాలు — ఒకే గ్రీకు పద సముదాయము నుంచి ఉత్పన్నమవుతున్నాయి. పరిశుద్ధమైన అనే పదం, హగియోస్ అనే విశేషణము నుండి అనువదించబడింది. పరిశుద్ధపరచబడిన అనే పదము, హగియాజో అనే క్రియా పదము నుండి వచ్చింది, మరియు ఇది పరిశుద్ధపరచు అనే అర్థమిస్తుంది. మరియు

"పరిశుద్ధులు" అనే పదము, హగియోస్ అనే నామవాచకం నుండి వెలువడింది, మరియు పరిశుద్ధమైనవాడు అనే అర్థమిస్తుంది.

పాత నిబంధనలో, కాదోష్ అనే విశేషణము, పరిశుద్ధమైన అని అర్థమిస్తుంది; కాదాష్ అనే క్రియాపదము, పరిశుద్ధపరచు అని అర్థమిస్తుంది; మరియు కోదేష్ అనే నామవాచకము, పరిశుద్ధమైనవాడని అర్థమిచ్చు మున్నగు హెబ్రీ పదముల చేత ఇవే భావనలు సూచింపబడినవి.

పరిశుద్ధతను గూర్చి మనము చెప్పుకొనునప్పుడు, పరిశుద్ధత అనేది దేవుని నుంచి ఆయన సృజించిన సృష్టిజాలమును ప్రత్యేకించు విషయమని అనుకోడానికి అనేక మంది క్రైస్తవులు అలవాటుపడిపోయారు. దేవుని పరిశుద్ధత ఆయన సృజించిన సృష్టిజాలమునకు బొత్తిగా ఇతరమైన, లేక బొత్తిగా భిన్నమైన ఆయన శ్రేష్ఠత్వమైయున్నదని తరచుగా చెప్పుకొనబడుతుంది. కాని లేఖనములలో "పరిశుద్ధమైన" అనే పదం ప్రయోగింపబడిన విధానం ఇదొక్కటే కాదు. సకల ప్రాణులు మరియు వస్తువులు దేవుని పరిశుద్ధతను ప్రతిబింబించు ప్రత్యేక లక్షణాలు కలిగియున్నప్పుడు, అవి కూడా పరిశుద్ధమైనవైయున్నవని బైబిలు సూచిస్తుంది. ఈ అవగాహన చొప్పుననే సంఘము పరిశుద్ధమైనదైయున్నదని అపొస్తలుల విశ్వాస ప్రమాణం రూఢిపరుస్తుంది.

సంఘము పరిశుద్ధమైనదై యున్నదనే ఆలోచనను మనము రెండు భాగాలలో యోచించుదాము. మొదటిగా, "పరిశుద్ధమైన" అనే పదము యొక్క నిర్వచనమును మనము అన్వేషిద్దాము. రెండవదిగా, పరిశుద్ధులైయున్న ప్రజలను గుర్తించడానికి ఇదే నిర్వచనాన్ని ఉపయోగించుకుందాము. పరిశుద్ధత అనే పదానికి బైబిలు ఇచ్చుచున్న నిర్వచనంతో మొదలుపెట్టుదాము.

## నిర్వచనం

లేఖనాలలో, పరిశుద్ధతను గూర్చిన భావం జటిలమైనదైయున్నది. కాని ఎవరినైనా లేదా దేనినైనా పరిశుద్ధమైనదని బైబిలు చెప్పునప్పుడు, చర్చింపబడు విషయం, నైతికంగా శుద్ధమైనదనే అత్యంత మౌలిక ఆలోచనయైయున్నదని చెప్పుకొనడం న్యాయసమ్మతమవుతుంది. మరియు ఇందుకు సంబంధించిన విషయంలోనే, "పరిశుద్ధమైన" అనే పదం, దేవుని ప్రత్యేక సేవా ప్రయోజనార్థమై ప్రత్యేకించుకొనబడిన ప్రజలను మరియు వస్తువులను సహితం వర్ణించవచ్చు.

"నైతికంగా శుద్ధమైనది" అను దానితో మొదలుపెట్టి, ఈ నిర్వచనంలోని రెండు కోణాలను చర్చిస్తాము. ఒకరు లేదా ఒక వస్తువు నైతికంగా శుద్ధమైనదని మనము చెప్పుకొనునప్పుడు, అది పాపము మరియు అవినీతి ఏమాత్రమును లేనిదని మనము భావిస్తాము. నైతిక కోణంలో శుద్ధమైనదనే అవగాహన ప్రకారం, పరిశుద్ధత దేవుని గుణశీలములోనే వేరుపారినదైయున్నది. దేవుడు పరిశుద్ధుడని లేఖనము 2 రాజులు 19:22, సామె 9:10, యెషయా 30:11-15, మరియు 1 యోహాను 2:20 వంటి అనేక చోట్ల వర్ణిస్తుంది.

> అది దేవుడు మనమున్న దాని కంటె పెద్దవాడైయున్నాడనేది కాదు; దేవుడు అపరిమితమైనవాడు, మనము పరిమితమైనవారమనే దాని గూర్చినది కాదు, కాని ఆయన నైతికంగా అయ్యున్నదాని కంటె "ఇతరమైనవాడై" యున్నాడు. ఆయనలో చీకటిగాని లేదా మారిపోవుచుండు ఛాయగాని ఎంత మాత్రమును లేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తప్పు చేయడానికి ఆయనలో చెడు ప్రేరణ లేదా ఉన్ముఖత లేదు. చెడు చేయు సూచన లేదా చేయవలెనను కోరిక ఆయనలో లేశమాత్రమైనా లేదు.

— డా. జే. లిగోన్ డంకన్ III

దేవుడు సంపూర్ణంగా పరిశుద్ధుడై యున్నందు వలన, పాపిష్ఠియైనది ఏదైనను ఆయన సముఖంలోనికి ప్రవేశించినప్పుడు అది ఆయన తీర్పు మరియు ఉగ్రతకు లోనవుతుంది. ఈ విషయాన్ని మనము 1 సమూ 6:20, 2 రాజులు 24:3, మరియు హెబ్రీ 12:14లో చూడవచ్చు. దేవుడు తన తీర్పును కొంతకాలం నిలుపుచేసినప్పటికిని, తమ పాపమునకు పరిహారము నొందనివారిని పరిశుద్ధమైన ఆయన సన్నిధి చివరకు నాశనం చేస్తుంది. తత్ఫలితంగా, ఆయన సన్నిధానములోనికి ప్రవేశింపగోరునదేదైనను లేదా ఎవరైనను మొట్టమొదట పరిశుద్ధపరచబడవలెను. ఉదాహరణకు, యెషయా 6:3-7లోని సంఘటనను గూర్చి ఒకసారి యోచించండి:

> వారుసైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు . . . నేను అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను; నేను నశించితిని; రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని. అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి, ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను (యెషయా 6:3-7).

ఈ వాక్యభాగం ప్రకారం, అతని దోషము లేదా పాపమునుబట్టి, పరిశుద్ధ దేవుని ప్రత్యేక సన్నిధానమందు అతడు నాశనమగునని యెషయా భయపడిపోయాడు. కాబట్టి, సెరాపులలో ఒకడు, దేవుని సముఖమందుండిన దూతలలో ఒకడు, దేవుని పరిశుద్ధ బలిపీఠము మీద నుంచి కారుతో తెసిన నిప్పుతో యెషయా పాపమును కడిగివేసాడు. ఇలా పవిత్రము చేయబడటం చేత, యెషయా పాపము ప్రాయశ్చిత్తమయ్యింది — అతడు పరిశుద్ధుడుగా చేయబడెను. మరియు ఈ నూతన పరిశుద్ధతనుబట్టి, అతడు తీర్పునకు గురికాకుండా దేవుని సన్నిధిలో నిలువబడగలిగాడు.

మనము యెషయా 6వ అధ్యాయములో గమనిస్తున్నట్టు, దేవుని పరిశుద్ధత ఇతరులకు సంక్రమింపగల గుణగణమైయున్నది — అది ఆయనను పరిపూర్ణంగాను మరియు సంపూర్ణంగాను చిత్రించు గుణగణమైయున్నది, కాని అది ఆయన సృజించిన జీవులను కూడా అపరిమితమైన విధానాలలో చిత్రించగలదు. ఎఫెసీ 1:4, హెబ్రీ 12:14, 1 పేతురు 1:15, 16లో వ్రాయబడినట్లు, విశ్వాసులు పరిశుద్ధులై యుండవలెనను బైబిలు సంబంధమైన అనేక ఆజ్ఞల వెనుక సంక్రమింపగల ఆయన పరిశుద్ధత యొక్క స్వభావం ఉంటున్నది. మనము నైతికంగా దేవుడు పవిత్రుడైయున్నంత పవిత్రులమై యుండుటకు ప్రయాసపడవలసియున్నది. సహజంగానే, మన సొంత బలంతో మనము చేసే ప్రయత్నంలో మనమెన్నటికిని సఫలులము కాలేము. కాని క్రీస్తు తానే పరిపూర్ణమైన నైతిక

పవిత్రతగలవాడై యున్నాడు. గనుక మనము ఆయనయందున్నప్పుడు, ఆయన నీతి మనకు ఆపాదింపబడుతుంది, అప్పుడు మనము నిరపేక్షంగా పవిత్రులమైయున్నామని, పాపము మరియు అవినీతి నుంచి సంపూర్ణంగా స్వతంత్రులమై యున్నామని పరిగణింపబడుదము.

దేవుని ప్రత్యేకమైన సేవా ప్రయోజనార్థమై ప్రత్యేకింపబడిన ప్రజలను మరియు వస్తువులను వర్ణించడం, మనము పరిశుద్ధత అనే పదమును గూర్చి చెప్పుకొనుచున్న నిర్వచనములోని రెండవ కోణమైయున్నది. ఈ అవగాహన చొప్పున, వస్తువులు నైతికంగా పవిత్రమైనవి కాకపోయినప్పటికిని, అవి పరిశుద్ధమైనవై యుండవచ్చు. ఒక ఉదాహరణగా, పౌలు 1 కొరింథీ 7:14లో వ్రాసిన మాటలను ఒకసారి గమనించండి:

> **అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధ పరచబడును; అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును (1 కొరింథీ 7:14).**

విశ్వాసి అవిశ్వాసిని వివాహమాడినప్పుడు, అవిశ్వాసి పరిశుద్ధపరచబడునని, ఇచ్చట పౌలు చెప్పాడు, లేదా ఇతర అనువాదాలలో ఉన్నట్టు, అవిశ్వాసి పవిత్రీకరింపబడును. అవిశ్వాసి దేవునితో గుర్తింపబడి — అవిశ్వాసి దేవుని చేత క్రీస్తునందు నైతికంగా పవిత్రీకరింపబడకపోయినప్పటికిని — ఆయన సేవార్థమై ప్రయోజనకారిగా చేయబడెననేది ఇందులోని ఆలోచనయైయున్నది.

అపరిపూర్ణులు మరియు అపవిత్రులైనవారిని దేవుడు ఆయన సేవార్థమై ప్రత్యేకించుకొనడం, వింతైన విషయమని కొందరు క్రైస్తవులు భావిస్తుంటారు. కాని మనము దీనిని గూర్చి కొంచెం లోతుగా ఆలోచించినట్లయితే, దేవుడు తన చిత్తమును నెరవేర్చుకొనుటకుగాను అవిశ్వాసులను ప్రత్యేకించుకొనిన సంగతులను గూర్చిన అనేక ఉదాహరణములు బైబిలులో కలవు. అపొస్తలుడైన యూదా, మన ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తును అప్పగించాడనే వాస్తవం, బహుశా ఉదాహరణములన్నిటిలోకెల్లా అత్యంత గొప్ప ఉదాహరణం కావచ్చు. యేసు తానే సెలవిచ్చినట్టు, ఆ ఉద్దేశం కొరకే యూదా ఏర్పరచుకొనబడినాడు. యూదా యొక్క విద్రోహ చర్య, దేవునికి అర్పింపబడిన అతి పవిత్రమైన, అతి పరిశుద్ధమైన అర్పణకు — ఆయన కుమారుని ప్రశస్తమైన మరణము — కారణమయ్యింది. దేవుడు తన సేవలో దుర్మార్గులైన అవిశ్వాసులను సహితం ఉపయోగించుకొనగల సమర్థుడైయున్నట్లయితే, ఆయనను ప్రేమించు పరిశుద్ధులు ఆయనకు చేసే ప్రత్యేక సేవను బట్టి ఆయన ఇంకెంత ఎక్కువగా మహిమపరచబడును కదా?

మనమింత వరకు చూచినట్టు, పరిశుద్ధతను గూర్చిన భావమునకు బైబిలులో అనేక పరిమాణములున్నవి. గనుక లేఖనములు సంఘమునకు సంబంధించిన వర్ణనలుగా పరిశుద్ధమైన, లేదా పరిశుద్ధపరచబడిన లేదా పరిశుద్ధులు అనే పదములను ప్రయోగించినప్పుడు అవి తెలియజెప్పు అర్థాన్ని అర్థం చేసుకొనుటకు మనము జాగ్రత్తపరులమైయుండాలి. కొన్ని పర్యాయాలు, వారికి అనుగ్రహింపబడిన క్రీస్తు పరిశుద్ధతనుబట్టి, సంఘంలోని యథార్థపరులైన విశ్వాసులు నైతికంగా పవిత్రులైయున్నారనే వాస్తవము విషయమై సావధానము వహింపవలెనని బైబిలు మనకు పిలుపునిస్తుంది. ఇతర సమయాలలో, వారు యథార్థపరులైన విశ్వాసులు కాకపోయినప్పటికిని, దేవుని ప్రత్యేక సేవార్థమై లోకంలో నుంచి ప్రత్యేకించుకొనబడిన వారిని అది సూచిస్తుంది. ఇంకా కొన్ని సందర్భాలలో, యథార్థపరులైన విశ్వాసులు దేవుని ప్రత్యేకమైన సేవార్థమై ప్రత్యేకించుకొనబడి యున్నారనే అభిప్రాయాన్ని అది సూచిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విషయం ఏదైనా, పరిశుద్ధమైన ప్రతి ఒక్కటి మరియు ప్రతి ఒక్కరు దేవునికి ప్రత్యేకమైనవారై యున్నారనే సంగతి మనకు తెలిసిపోయింది. మనము దేవుని నామమును పూజిస్తాము, వ్యర్థంగా ఉచ్చరించడానికి నిరాకరిస్తాము, ఎందుకనగా ఆయన నామము పరిశుద్ధమైనది. మనము బైబిలుకు లోబడుతాము ఎందుకనగా అది మన పరిశుద్ధుడైన దేవుని పరిశుద్ధ వాక్యమైయున్నది. మన జీవితములు పరిశుద్ధమైనవై యుండాలని ప్రభువు పిలుపునిచ్చుచున్నాడని ఎరిగినవారమై, జీవితంలోని ప్రతి కోణంలో నైతిక పవిత్రతకు మనము మర్యాద ఇస్తాము మరియు అందుకోసం ప్రయాసపడుతాము. పరిశుద్ధమైన ఆయన సంఘములో పాల్గొంటాము మరియు దానికి లోబడుతాము. మనకు ఎక్కడ అగుపించినా, అచ్చట దేవుని హస్తమున్నదని గుర్తిస్తాము, గనుక ఆ యా విషయాల పట్ల దైవభక్తితో వ్యవహరించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తాము.

“పరిశుద్ధమైన” అనే పదము యొక్క ఈ నిర్వచనమును మనస్సులో పెట్టుకొని, పరిశుద్ధులైయున్న ప్రజల గుర్తింపును అన్వేషించడానికి దానిని ఇప్పుడు ఉపయోగించుకుందాము.

## ప్రజలు

ఇంకా విస్తరించి చెప్పుకుంటే, విశ్వాసులు దేవునికి చేసే ప్రత్యేక పరిచారములో ప్రయోజనకరులై యుండునట్లు వారు మిగిలిన లోకంలో నుంచి వేరుగా ప్రత్యేకించుకొనబడినప్పుడు “పరిశుద్ధులై”యున్నారని బైబిలు సూచిస్తుంది. ఉదాహరణకు, పాత నిబంధన జనాంగమైన ఇశ్రాయేలీయులందరు క్రమము తప్పక “పరిశుద్ధులు” అని పిలువబడ్డారు ఎందుకనగా దేవుడు ఈ జనాంగముతో నిబంధన చేసాడు. ఈ వివరము నిర్గమ 19:5, 6; ద్వితీ 7:6-9, మరియు యెహె 37:26-28లో చూడనగును.

ఈ ప్రధానాంశము క్రొత్త నిబంధన సంఘంలో సహితం కొనసాగుతున్నది. ఉదాహరణకు, దేవుని పరిశుద్ధ నిబంధనను నెరవేర్చడానికి యేసు వచ్చుచున్న విషయాన్ని లూకా 1:72 ప్రస్తావించుచున్నది. సంఘము వినూత్నపరచబడిన మరియు పునరుద్ధరింపబడిన క్రొత్త నిబంధన ఇశ్రాయేలైయున్నదని తెలిసికొనబడుతుంది గనుక, ఇది కూడా పరిశుద్ధమైనదని పిలువబడుతుంది. ఈ విషయము మనకు కొలొ 3:12, హెబ్రీ 10:29, మరియు ఇతరమైన అనేక చోట్ల కనబడుతుంది. ఉదాహరణకు, 1 పేతురు 2:9లో పేతురు రచించిన మాటలను మరొక పర్యాయం గమనించండి:

> అయితే మీరు . . . ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు (1 పేతురు 2:9).

ఇచ్చట, ఇశ్రాయేలు పరిశుద్ధతను గూర్చి చెబుతున్న పాత నిబంధనలోని అనేక వాక్యభాగములలో నుంచి పేతురు ఉల్లేఖిస్తున్నాడు, కాని ఇవే విషయాలను ఆయన సంఘానికి అన్వయించాడు. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలోని సంఘం ఒకే పరిశుద్ధమైన గుంపు అనేది పేతురు చెబుతున్న విషయమైయున్నది.

అయనను, మనము తెలుసుకున్నట్టు, ఇశ్రాయేలులోని లేదా క్రొత్త నిబంధన సంఘములోని ప్రతి ఒక్కరు యథార్థమైన విశ్వాసియై యుండెనని చెప్పలేము. అలా అయినప్పటికిని, వారందరు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పరిశుద్ధులనే పరిగణింపబడ్డారు ఎందుకనగా దేవుని నిబంధన సమాజంలో, అనగా, దేవునితో నిబంధన సంబంధము కలిగియుండిన వారిలో, వారు భాగమైయుండిరి.

నిబంధన సమాజములో విశ్వాసులై యుండినవారి విషయంలో, వారి పరిశుద్ధత అవిశ్వాసుల పరిశుద్ధతను అధిగమిస్తుంది. అవిశ్వాసులు దేవుని కొరకు వేరుగా ప్రత్యేకించబడితిరి గనుక మాత్రమే వారు పరిశుద్ధులైయుండిరి. అయితే విశ్వాసులు దేవుని కొరకు వేరుగా ప్రత్యేకించబడితిరి గనుక మాత్రమే గాక, క్రీస్తునందు వారు నైతికంగా పవిత్రులు మరియు దేవుని యెడల విధేయులునై యుండినందువలన కూడా వారు పరిశుద్ధులైయుండిరి. సహజంగానే, లక్ష్యము ఎల్లప్పుడు నిబంధన సమాజమంతా విశ్వాసముంచవలెననేదే — ప్రతి ఒక్కరు దేవుని యెడల విశ్వసనీయులుగాను, నైతికంగా పవిత్ర జీవితము జీవించువారునై యుండాలనేదే — అయ్యుండినది.

పరిశుద్ధులైన ప్రజలను గూర్చి ఆలోచించడానికి సహాయకరంగా ఉండగల మార్గం దృశ్య సంఘం మరియు అదృశ్య సంఘం మధ్య గల సాంప్రదాయికమైన ప్రత్యేకతలో కనబడుతుంది. దృశ్య సంఘముతో ఆరంభించి, ఈ రెండు వర్గాలను పరిశీలన చేద్దాం, రండి.

## దృశ్య సంఘము

> దృశ్య సంఘము మనము చూడగలుగుతున్న సంఘాన్ని సూచిస్తుంది, స్పష్టంగానే దీని అవగాహన కూడా ఇదే. కాబట్టి, దృశ్య సంఘము, లోకమందంతట గల సంఘమైయున్నామని స్వాధికారంతో చెప్పుకొనెడి వారి సమూహమైయుంటుంది. యేసు క్రీస్తును అనుసరిస్తున్నామని స్వాధికారంతో చెప్పుకొనెడి క్రైస్తవ మత శాఖోపశాఖలన్నీ, నేటి ప్రపంచంలో దేవుని సంకల్పమును మరియు ఆయన వాక్యమును అనుసరిస్తున్నామని స్వాధికారంతో చెప్పుకొనుచున్నవే. ఇందులో బహుముఖ క్రైస్తవ మత శాఖోపశాఖలు ఉన్నవి, మరియు దీనిలో ఏదైన ఒక నిర్దిష్ట శాఖోపశాఖతో గుర్తించుకొనక, వారు క్రీస్తు అనుచరులైయున్నారని తమ్మునుతాము పరిగణించుకొనువారు ఉన్నారు.
>
> — డా. మార్క్ స్ట్రాస్

నిర్దిష్టమైన ఏ నిమిషంలోనైనా, కంటికి కనబడుతున్న సంఘంలో, వారి హృదయముల పరిస్థితితో నిమిత్తము లేకుండా, సమాజముగా కూడుకొను సంఘంలో క్రమప్రకారంగా భాగమైయుండు ప్రతి ఒక్కరు కలిసియున్నారు. విశ్వాసులు కంటికి కనబడు సంఘములో భాగమైయున్నారని ఎంచడానికి విభిన్న మార్గాలు ఉన్నాయి. క్రొత్త నిబంధన ప్రకారమైన బాప్తిస్మమునుబట్టి, లేదా పాత నిబంధన ప్రకారమైన సున్నతినిబట్టి వారు దేవుని నిబంధనలో నిర్ధారింపబడినవారై యుండవచ్చు. లేదా వారు క్రీస్తునందలి తమ విశ్వాసమును కలిగినవారు లేక ఒప్పుకొనువారైయుండాలి. అధికారపూర్వకమైన సభ్యత్వమును నిర్వహించని సంఘాలలో, లేదా బాప్తిస్మము వంటి నిబంధనను నిర్ధారించు క్రతులను అభ్యసించని సంఘాలలో, వారు సంఘ బోధలకు క్రమము తప్పక లోబడుచుండుటనుబట్టి మాత్రమే నిబంధన సభ్యులైయున్నారని ఎంచబడవచ్చు. లేదా, 1 కొరింథీ 7:14లో పౌలు బోధిస్తున్నట్టు, వారు కేవలము విశ్వాసులైయున్న తల్లిని లేదా తండ్రిని లేదా దాంపత్య జీవిత భాగస్వామిని కలిగియుండవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉదాహరణకు, పాత నిబంధనలో, వారిలో ప్రతి ఒక్కరికి రక్షణార్థమైన విశ్వాసం లేకుండినప్పటికిని, ఇశ్రాయేలు జనాంగమంతయు సంఘములో భాగమైయుండినది. ఎంత తక్కువలో చూసినా, వారందరు జనాంగములోని సభ్యులైయుండిరి. దీనిని మించి, ఆది 17వ అధ్యాయంలో దేవుడు ఆదేశించినట్లు, వారి పురుషులందరు సున్నతి చేసికొనడం ద్వారా దేవుని నిబంధనలో నిర్ధారింపబడినవారైయుండిరి.

క్రొత్త నిబంధనలో, ఇటువంటి విషయాన్నే చూస్తాము. సంఘములోని సమావేశాలలో పాల్గొనుచుండిన ప్రతి ఒక్కరు సంఘములో భాగమైయున్నారని ఎంచబడిరి. ఇందులో తమ విశ్వాసమును ఒప్పుకొనిన ప్రతి ఒక్కరు, బాప్తిస్మము పొందిన ప్రతి ఒక్కరు, విశ్వాసుల పిల్లలు మరియు దాంపత్య జీవిత భాగస్వాములు ఉన్నారు, మరియు తరచుగా వారి గృహాలలో పనులు చేయుచుండిన దాసులు మరియు బానిసలు కూడా ఉన్నారు. ఉదాహరణకు, పౌలు ఆ యా సంఘాలకు ఉత్తరములు వ్రాసినప్పుడు, అవి ఆ యా సంఘాలతో ప్రత్యక్ష సంబంధం కలిగియుండిన ప్రతి ఒక్కరికి చదివి వినిపింపబడవలెననేది ఆయన తాత్పర్యమైయుండినది. వారి విశ్వాసం యథార్థమైనదైయుండిందో లేదో చూచుకోడానికి, వారు తమ్మును తాము పరిశీలనగా పరీక్షించుకొనవలెనని ఆయన క్రైస్తవులకిచ్చిన హెచ్చరికల నుంచి మనము తెలిసికొనుచున్నట్టు, సంఘములో అవిశ్వాసులుంటారని పౌలు పూర్తిగా నమ్మాడు. ఈ విషయాన్ని మనము 2 కొరింథీ 13:5 వంటి వాక్యభాగాలలో చూడగలము. మత్తయి 13:24-30లో యేసు చెప్పిన గోధుములు మరియు గురుగులను గూర్చిన ఉపమానములో ఆయన కూడా ఇటువంటి గ్రహింపును కలిగియుండినాడు, గనుక ఆయన అవిశ్వాసులను సంఘములో నుంచి తొలగించకూడదని సెలవిచ్చాడు. ప్రకటన గ్రంథం 2 మరియు 3 అధ్యాయాలలో ఆ యా సంఘాలకు వ్రాయబడిన ఉత్తరములలో కూడా ఇదే విధమైన విషయాన్ని మనము చూడవచ్చు, వారు జయిస్తూ, అంతము వరకు సహించవలెనంటూ యేసు ఈ ఉత్తరాల ద్వారా వారిని ఏకరీతిగా ప్రోత్సహిస్తున్నాడు. క్రొత్త నిబంధనను ఉల్లంఘించు విషయానికి విరోధంగా హెబ్రీ 6:4-8 మరియు హెబ్రీ 10:29లో చేయబడిన హెచ్చరికలలో ఇదే ఉద్ఘాటనను మనము చూస్తాము.

ఒక ఉదాహరణగా, హెబ్రీ 10:29లో గల మాటలను గమనిద్దాము:

> **ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును? (హెబ్రీ 10:29).**

ఈ వచనంలో, దేవునితో నిబంధన ప్రకారం పరిశుద్ధపరచబడిన తరువాత కూడా క్రీస్తును తృణీకరించడం సాధ్యమవుతుందని హెబ్రీ పత్రిక గ్రంథకర్త సూచించాడు. మిగిలిన అధ్యాయం స్పష్టంగా తెలియజెప్పుతున్నట్టు, దృష్టింపబడుతున్న దండన నరకంలో ఒకడు అనుభవించు నిత్య శ్రమయైయున్నది.

> **కంటికి కనబడు సంఘములో "గోధుమలు మరియు గురుగులు" ఎల్లప్పుడు ఉంటాయని జ్ఞాపకముంచుకొనడం ముఖ్యం. దేవుని యెడల యథార్థమైనవారుంటారు, యథార్థమైనవారైయున్నట్టు అగుపించువారుంటారు. యేసు యెడల విశ్వసనీయమైనవారై యుండిన శిష్యులుండిరి, కాని వారిలో**

> యూదా కూడా ఉండెను. పౌలు శిష్యులలో దేమాలు కూడా ఉండిరి. కాబట్టి, ఇటువంటి వారు స్థానిక సంఘములో ఎల్లప్పుడు ఉంటారు.
>
> — డా. డొనాల్డ్ విట్నె

అవిశ్వాసము మరియు పొరపాట్లకు విరోధంగా మనము ఎల్లప్పుడు మెలకువతో కావలి కాచుకొనుచుండవలెననుట కంటికి కనబడు సంఘము యొక్క మిశ్రితమైన లక్షణమని అర్థమిస్తుంది. అదే సమయంలో, సంఘ పరిచర్యలలో అవిశ్వాసులు కలుగజేసుకున్నప్పుడు సహితం, సంఘము యొక్క పరిశుద్ధత పట్టుదలగా నిలిచియుంటుంది. కాబట్టి, మనము సంఘ సంస్కారములను, దేవుని పరిశుద్ధ ఆచారములను గౌరవిస్తాము. పౌలు ఫిలిప్పీ 1:14-18లో బోధించినట్లు, దేవుని వాక్యము ఆశించిన ఫలం లేనిదిగా లేదు, మరియు వేషధారణపూర్వకంగా బోధింపబడినప్పుడు సహితం మనము దేవుని పరిశుద్ధ వాక్యమునకు మర్యాద ఇస్తాము. సంఘము యొక్క పరిశుద్ధత దేవుని కంటే ఎక్కువగా సంఘము వైపు చూచుటకు విరోధమైన హెచ్చరికయైయున్నది, అదే సమయంలో అది పాపిష్టులు మరియు అవిశ్వాసులైన మనుష్యులుగలదై యున్నప్పటికిని దేవుడు సంఘమును సార్థకంగా వాడుకుంటాడనే అభయమైయున్నది.

దృశ్య సంఘము యొక్క ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, అదృశ్య సంఘమును గూర్చి కూడా తెలుసుకుందాము.

## అదృశ్య సంఘము

> దృశ్య సంఘము, ప్రతి ఆదివారము నాడు, ప్రపంచమందంతటను, స్థానిక సమావేశముగా కూడుకొను, విశ్వాసుల కూడికయైయున్నది, మరియు అది తమ విశ్వాసమును బాహాటంగా ఒప్పుకొనువారు గలదైయున్నది. వారందరు ఒక చోట కూడుకొని, ప్రధానమైన రెండు సంఘ సంస్కారములలో అనగా, బాప్తిస్మము మరియు ప్రభువురాత్రి భోజనంలో పాల్గొనువారుగలదైయున్నది, మరియు వారందరు దృశ్యమైన దేవుని సంఘములో కార్యశీలులైన సభ్యులైయున్నారని తద్వారా సూచించినదైయున్నది.
>
> — డా. సైమన్ వైబర్ట్

దృశ్యమైన సంఘము దేవుని నిబంధన సమాజంలో భాగమైయున్న ప్రతి ఒక్కరు గలదైయుండగా, కంటికి కనబడని సంఘం రక్షణ ద్వారా క్రీస్తుతో ఏకమైయున్నవారు మాత్రమే కలదైయున్నది. ఈ హేతువును బట్టి, అది కొన్ని పర్యాయాలు నిజమైన సంఘం అని పిలువబడుతుంది. అదృశ్యమైన సంఘం, దృశ్యమైన సంఘమంతటి లోపలే గల ఒక చిన్న గుంపైయున్నదని మనము అనుకొనవచ్చు. సర్వసాధారణంగా, దృశ్యమైన సంఘములోని అత్యధిక శాతం సభ్యులు నిజముగా రక్షింపబడినవారైయున్నారని మనము సందేహము లేకుండా ఎంచుతుంటాము. కాని మనము కీర్తనలు 44:21 మరియు అపో 15:8లో చదువుతున్నట్టు, ఒకని హృదయాన్ని దేవుడు మాత్రమే చూడగలడు, ఇదొక నగ్న సత్యం. తత్ఫలితంగా, చరిత్రలోని ఈ దశలో, అదృశ్యమైన సంఘాన్ని దేవుడు మాత్రమే

సంపూర్ణ నిశ్చయతతో గుర్తుపట్టగలడు. నిర్దిష్టమైన ఏ నిమిషములోనైనా అది ఈ పుడమిపై ఉనికి గలదై యుంటున్నది గనుక, మన దృష్టిని ప్రాథమికంగా అదృశ్యమైన సంఘము పై కేంద్రీకరించుచున్నప్పటికిని, అదృశ్యమైన సంఘము కూడా ఎప్పుడైనా జీవించిన, క్రీస్తు యొక్క ఇహలోక పరిచర్యకు మునుపు మరియు దాని తరువాత జీవించిన ప్రతి విశ్వాసి చేరియున్నదైయున్నదని గుర్తించడం ముఖ్యం.

సర్వసాధారణంగా, లేఖనము అదృశ్య సంఘము కంటే దృశ్యమైన సంఘమును ఉద్దేశించి మాటలడుతుంది, కాని వారి రక్షణ విషయంలో సామాన్యంగా అది దాని శ్రోతలకు సంశయ లాభాన్ని సమకూరుస్తుంది. దీనికి కొన్ని గమనార్హమైన మినహాయింపులున్నాయి, ఉదాహరణకు, 1 కొరింథీ 5వ అధ్యాయం, 1 తిమోతి 1:19-20. ప్రకటన గ్రంథం 2 మరియు 3 అధ్యాయాలలోని కొన్ని ఉత్తరములు వాటి శ్రోతలను గూర్చి చాలా ఆశాజనకంగా లేవు. కాని మొత్తం మీద, వారి పాఠకులు దేవుని విశ్వసిస్తూ ఆయనయందు నమ్మకముంచుతారని, మరియు ఆయనకు విశ్వసనీయంగా విధేయులై లోబడుదురని లేఖనముల గ్రంథకర్తలు ఆశించారు. ప్రతి ఒక్కరు విశ్వసనీయమైనవారై యున్నారని ఋజువు చేసికొనవలెననేది — దృశ్యమైన సంఘం మొత్తం అదృశ్య సంఘములో భాగమై యుండవలెననేది — ప్రతి ఒక్కరి లక్ష్యమైయుండినది.

యేసు తిరిగి వచ్చినప్పుడు, అయన తన సంఘాన్ని సంపూర్ణంగా పరిశుద్ధపరచును. అదృశ్యమైన సంఘము, దృశ్యమైన సంఘముతో సమరూపముగలదై యుండునట్లు, ఆయన దానిలో నుంచి అవిశ్వాసులనందరిని తొలగిస్తాడు. ఈ విషయాన్ని మనము మత్తయి 7:21-23, మత్తయి 13:24-30, 1 కొరింథీ 3:12-15, మరియు 1 పేతురు 4:17-19లో చూడగలము. కాని అప్పటి వరకు, అదృశ్య సంఘములోని సభ్యుల గుర్తింపు దేవునికి మాత్రమే నిశ్చయంగా తెలిసియుంటుంది.

వర్తమాన కాలంలో దృశ్యమైన సంఘము లోపలే అదృశ్యమైన సంఘమున్నదనే వాస్తవము క్రైస్తవులమని స్వాధికారంతో చెప్పుకొనెడి ప్రతి క్రైస్తవ విశ్వాసి విషయంలో ప్రాముఖ్యమైన అంతర్భావాలుగలదైయున్నది. సంఘము క్రమము తప్పక సువార్త వినాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదనేది వాటిలో అతి గొప్ప అంతర్భావమైయున్నది. దృశ్యమైన సంఘములో అవిశ్వాసులున్నారనే విషయం మనకు తెలుసు. అనగా, మన రక్షణ విషయమైన హామీ ఇవ్వడానికి సంఘ సభ్యత్వం చాలదని అర్థం. ఈ కారణాన్ని బట్టి, మనము విమోచన సువార్తను ఇతరులకు మాత్రమే కాదు, కాని మనకు మనము కూడా ఉపదేశించుకొనడం మరియు బోధించుకొనడం కొనసాగించాల్సి ఉన్నది. మన సంఘ సమూహాలలో ఉన్న అవిశ్వాసులు క్రీస్తును తమ స్వరక్షకునిగా అంగీకరించడానికి ఆహ్వానింపబడుచు, అదృశ్యమైన సంఘములో భాగమైయున్నారని మనము రూఢిపరచుకొనాల్సిన అవసరమున్నది.

సంఘము పరిశుద్ధమైనదని అపొస్తలుల విశ్వాస ప్రమాణము రూఢిపరచుచున్నప్పుడు, సంఘము దేవునితో నిబంధన చేసికొనియున్నదని అర్థం, అది దేవుని ప్రత్యేక ప్రజగా ప్రత్యేకించుకొనబడి, ఆయన సేవార్థమై ప్రతిష్టింపబడినదని అర్థం. నైతిక పవిత్రత సంఘము యొక్క అంతిమ లక్ష్యమైయున్నదనియు, సంఘములోని విశ్వాసుల ప్రస్తుత అనుభవం వారిని క్రీస్తు యొక్క నైతిక పవిత్రతలో దాచియుంచుతున్నదని కూడా అది అర్థమిస్తుంది. దీనిని మించి, మనలను మనము దేవుని ఆజ్ఞలకు విధేయతతో లోపరచుకొనునప్పుడు, మనము చేసిన పాపము నుంచి నిలకడగా పవిత్రపరచబడుచు, దేవుడు మన కొరకు ఏర్పాటుచేసియుంచిన పరిపూర్ణమైన పరిశుద్ధతయనే లక్ష్యమునకు దగ్గరగా తేబడుచుందుము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు సంఘమును అనుమతించిన విషయం, ఆయన అనుమతిని బట్టి సంఘమునకు ప్రాప్తిస్తున్న ప్రాముఖ్యత మరియు అధికారమును గూర్చి, మరియు సంఘము దేవుని కొరకు పరిశుద్ధమైనదై యున్నదని తెలుసుకున్నాము గనుక, ఇప్పుడు మూడవ అంశాన్ని తెలుసుకుందాము: సంఘము సార్వత్రికమైనది, ఇది వాస్తవము.

# సార్వత్రిక సంఘము

కథోలిక్ అనే పదమును గూర్చిన చర్చ మూడు భాగములలో కొనసాగుతుంది. మొదటిగా, "కథోలిక్" అనే పదమును నిర్వచిస్తాము. రెండవదిగా, దృశ్యమైన సంఘము యొక్క సార్వత్రికతను మనం చూస్తాము. మూడవదిగా, అదృశ్య సంఘము యొక్క సార్వత్రికతను మనం చూస్తాము. "కథోలిక్" అనే పదం యొక్క నిర్వచనముతో మొదలుపెట్టుదాము.

## నిర్వచనం

మనము ఇంతకు ముందు పాఠములో పేర్కొనినట్లు, కథోలిక్ అనగా: సార్వత్రికము; సకల క్రైస్తవ సమూహములకు సంబంధించిన సకల క్రైస్తవులతో సహా అని అర్థం. "కథోలిక్" అనే పదము, కథోలికస్ అనే ల్యాటిన్ పదమును అనువదిస్తుంది, ఇది గ్రీకు విభక్తి ప్రత్యయము కటా మరియు "మొత్తం" లేక "పూర్తి" అని అర్థమునిచ్చు విశేషణం హోలోస్ నుంచి ఉత్పన్నమవుతుంది. ఇది రోమన్ కథోలిక్ సంఘమును గూర్చిన ప్రస్తావన కాదు. విశేషంగా, ఇది క్రీస్తును వెంబడించు సంఘములన్నిటి మధ్య గల ఐక్యతను గూర్చిన వర్ణనయైయున్నది.

ఈ రోజులలో మన విశ్వాసమును రూఢిపరచుకొనుటకుగాను మనము సద్వినియోగము చేసికొనుచున్న అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క రూపము, ఆదిమ బాప్తిస్మముకు సంబంధమైన విశ్వాస ప్రమాణముల నుంచి అభివృద్ధి అయ్యిందని, ఈ పాఠముల పరంపరలోని ఇదివరకటి పాఠములలో నేర్చుకొనియున్నట్టు మీరు జ్ఞాపకం చేసికొనవచ్చు. ఈ ఆదిమ విశ్వాస ప్రమాణములు లిఖిత రూపంలో యుండిన ఆ రోజుల్లో, ప్రపంచములోని నానా విధ క్రైస్తవ సంఘాలు అప్పటికి సకల సంఘాలు కలిసియున్న సంఘ ప్రభుత్వంగా, ఇంకను ఒక్క జెండా క్రిందికి రాలేదు. కాబట్టి, అపొస్తలుల విశ్వాస ప్రమాణము సంఘము యొక్క సార్వత్రికతను గూర్చి మాటలాడునప్పుడు, క్రైస్తవ సంఘ సమూహములన్నిటితో కూడిన ఒక వ్యవస్థను గూర్చిన భావం అందులో లేదు. విశేషంగా, మనలో వ్యవస్థాపరమైన తేడాలున్నప్పటికిని, అది న్యాయబద్ధమైన క్రైస్తవ సంఘములన్నిటి మధ్య గల పరిశుద్ధాత్మ ఐక్యమును గూర్చి మాటలాడుతుంది. చరిత్రలో ఈ దశలో, "కథోలిక్" అనే పదం చేర్చబడింది. "సంఘము" అనే నామమును ప్రతి క్రైస్తవ సంఘ సమూహమునకు వర్తింపజేయాలనేది దాని భావమైయుండినది.

ఈ అభిప్రాయం 1 కొరింథీ 1:2లో గల పౌలు బోధ ప్రకారమైనదై యుండినది, అచ్చట పౌలు తన ఉత్తరంలో ఈ క్రింద మాటలు వ్రాస్తున్నాడు:

> కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతిస్థలములో ప్రార్థించువారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది (1 కొరింథీ 1:2).

ఇచ్చట, పౌలు కొరింథులోని నానా విధ క్రైస్తవ సంఘ సమూహమును, ఆయన "కొరింథులోని ... సంఘము" అని సామూహికంగా సంబోధిస్తున్నాడు, వారు ఏ ప్రదేశంలో నివసిస్తున్నారనే దానితో నిమిత్తము లేకుండా, కలిసియున్న విశాల సంఘములో ఒక భాగమైయున్నారని సూచిస్తున్నాడు.

మూడవ శతాబ్దము మధ్య కాలంలో, కార్తేజ్ కు చెందిన సిప్రియన్, సంఘమును నిర్వహించుటలో బిషప్పులు లేదా యాజకులు వహించవలసిన పాత్రను నొక్కి వక్కాణించడానికి మొదలుపెట్టాడు. ఆయన రచించిన పత్రిక 68లో, ఇలా ప్రస్తావించాడు:

> యాజకుని హత్తుకొని ఆయనతో ఐక్యమైయున్నవారు సంఘమైయున్నారు . . . సంఘము, సార్వత్రికమైనది మరియు ఒక్కటే అయ్యున్నది, అది తెగగొట్టబడలేదు సరికదా విభజింపబడనూ లేదు, కాని ఒకరితో నొకరు సుసాంగాత్యముగా నుండు యాజకులనెడు సిమెంటుచేత నిజముగా ముడిపడినదై, ఒక్కటిగా బంధింపబడినదైయున్నది.

సిప్రియన్ దృష్టిలో, సంఘము యొక్క ఐక్యత, అభిషిక్తులు మరియు సంబంధిత పరిచర్య యొక్క ఐక్యతలో వేరుపారినదై యుండినది. ఈ దృష్టికోణం విశాలమగుటకు మొదలుపెట్టినప్పుడు, సంఘ ప్రభుత్వం యొక్క ఐక్యతలోగల దాని ఐక్యతను రూఢిపరచుకొనడానికి క్రైస్తవులు కూడా మొదలుపెట్టారు. బిషప్పులు మరియు యాజకులు ప్రపంచమందంతటను ఉండినందువలన, సంఘము ప్రపంచమందంతటా ప్రతి స్థలంలోను ఉండిన ఏకైక వ్యవస్థయైయుండినది.

అయినను, ఈ సమయంలో కూడా, "కథోలిక్" అనే పదము అందరిని కలుపుకొనియున్న, క్రీస్తు నామమునుబట్టి పిలువబడిన సకల జనులను మరియు సంఘ సమూహములను, మరియు సంఘము యొక్క సాంప్రదాయిక సిద్ధాంతములకు విశ్వసనీయులై యుండినవారికి ఇముడ్చుకొనియుండిన పదమై యుండాలని ఉద్దేశింపబడింది.

ఏది ఏమైనా, అటు తరువాత, సంఘము విభజింపబడి ముక్కచెక్కలయ్యింది. ఉదాహరణకు, క్రీ.శ. 1054లో, రోమన్ కథోలిక్ సంఘము, తూర్పు దేశాలకు సంబంధించిన సనాతనాచార సంఘాలను వెలివేసింది, మరియు తూర్పు దేశాలకు సంబంధించిన సనాతనాచార సంఘాలు రోమన్ కథోలిక్ సంఘాన్ని వెలివేసాయి.

ఈ సమయంలో, ఈ సంఘాలు "కథోలిక్" అనే పదాన్ని ఒక నూతన మినహాయింపైన అవగాహనతో ప్రయోగించడం మొదలుపెట్టాయి. వారి సొంత సంఘాలే కథోలిక్ సంఘాలై లేక, సార్వత్రికమైనవై యున్నాయని పట్టుబట్టటం వలన, ప్రతి ఒక్క సంఘం దేనికదే ఏకైక ప్రామాణికమైన సంఘముగా గుర్తించుకొనడం, పోటీదారులైయుండిన సంఘాలను ఖండించడం మొదలయ్యింది.

అటుతరువాత, 16వ శతాబ్దమునాటి సంఘ సంస్కరణ ఫలితంగా, ప్రొటెస్టెంటు సంఘాలలో అధిక శాతం భిన్నమైన విధానాన్ని అవలంబించాయి. అతిముఖ్యంగా, కథోలిక్ అనే పదమును గూర్చి అన్నిటిని

కలుపుకొనిన తొలి అర్థం చేత ఆకర్షింపబడి వారు విశ్వాస ప్రమాణంలోని ఆదిమ అర్థం వైపు వెనుదిరిగారు. లేఖనాలు మరియు అపొస్తలుల విశ్వాస ప్రమాణంతో ఏకీభవిస్తూ, క్రీస్తు ఆధిపత్యం క్రింద క్రైస్తవ సంఘాలన్నీ పాలుపంచుకొను పరిశుద్ధాత్మ ఐక్యతను ప్రొటెస్టెంటు సంఘాలు రూఢిపరిచాయి. సంఘ ప్రభుత్వంలో సంఘీభావం లేకుండా, వారికి సంబంధించిన శాఖోపశాఖలు ప్రతి ఒక్కటి అందించు నిర్మాణాత్మకమైన తోడ్పాటును కోల్పోకుండా కూడా ఈ ఐక్యత బలముగా నిర్వహింపబడవచ్చునని అవి గుర్తించాయి.

ఆధునిక లోకములో సంఘము యొక్క సార్వత్రికతను గుర్తించడమంటే, అపొస్తలుల విశ్వాస ప్రమాణంలోని సిద్ధాంతములను రూఢిపరచు ప్రతి సంఘము యొక్క క్రమబద్ధతను రూఢిపరచడమవుతుంది. విశ్వసనీయమైనవైయున్న సంఘములన్నిటిలోని క్రైస్తవులందరు క్రీస్తు యొక్క నిబంధన సంబంధమైన ఆధిపత్యం క్రింద ఉన్నారు, మరియు యథార్థమైన విశ్వాసులందరు ఆత్మ వరములు అనుగ్రహింపబడుటచేత దీవింపబడియున్నారు. ఈ కారణాన్నిబట్టి, ప్రతి సంఘములోని యథార్థమైన ప్రతి క్రైస్తవునికిగల వరముల వలన ప్రయోజనము పొందడానికి మనము ఆసక్తిపరులమైయుండాలి, మరియు వాటితోపాటు సాధ్యమైనంత పరిచారము చేయడానికి కూడా మనము ఇష్టపడుచున్నవారమైయుండాలి.

"కథోలిక్" అనే పదము యొక్క నిర్వచనమును మనస్సులో ఉంచుకొని, దృశ్యమైన సంఘము "సార్వత్రికమైనది" అని పిలువబడుతున్న విధానాలను చూద్దాము.

## దృశ్యమైన సార్వత్రిక సంఘము

సార్వాత్రికమును గూర్చిన మన గ్రహింపును దృశ్యమైన సంఘమును గూర్చిన మన అవగాహనతో జోడించినప్పుడు, దృశ్యమైన సార్వత్రిక సంఘమును ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు: క్రీస్తు ఆధిపత్యము క్రింద దేవునితో గల నిబంధనలో చేరియున్న వారందరి ఒక విశ్వవ్యాప్త సహవాసము. స్పష్టంగా, ఈ సహవాసము సంఘ ప్రభుత్వము కంటే, విశేషంగా పరిశుద్ధాత్మగలదైయున్నది. దాని ప్రభుత్వం క్రైస్తవ సంఘ సమూహములన్నిటిని మించిపోవు ఏ ఒక్క శాఖోపశాఖయైనను లేదు. విశేషంగా, దృశ్యమైన సంఘము యొక్క ఐక్యత, ప్రతి ఒక్క సంఘము, ఒకే క్రీస్తు యొక్క నిబంధన ఆధిపత్యము క్రింద, ఒకే దేవునితో గల నిబంధనలో చేరియున్నదనే వాస్తవముపై ఆధారపడియున్నది.

చరిత్ర సంబంధంగా, దృశ్యమైన సంఘము యొక్క సార్వత్రికమును గూర్చిన జాడ నానా విధాలలో ఉన్నది. కొన్ని సాంప్రదాయాలలో, దాని జాడ సంఘ ప్రభుత్వం ద్వారా బయటపడుతుంది. సంఘం దానంతట అది హెచ్చగుచుండగా అది విస్తరించుచుండును, ప్రతి యొక్క నూతన పరిచారకుడు అభిషేకింపబడును, ఆ సమయంలో అదివరకే పరిచారకులుగా అభిషేకింపబడినవారు ఈ నూతన పరిచారకునిపై తమ హస్తముల నుంచుదురు.

కాని సంఘమంతటి ఐక్యత, అభిషేకింపబడిన పరిచారకుల మరియు యాజకుల పరంపరాక్రమంలో కంటె, విశేషంగా క్రీస్తునందలి మన విశ్వాసము మరియు పరిశుద్ధాత్మ కార్యముపై ఆధారపడియుంటుందని సర్వసాధారణంగా ప్రొటెస్టెంటువారు నొక్కివక్కాణించారు. ఈ కారణమునుబట్టి, పరిశుద్ధాత్మ ఐక్యత నెలకొనియుండు ప్రతిచోట, దేవునితో నిబంధనగలవారు క్రీస్తు నామములో కూడుకొను ప్రతి స్థలంలో, నూతన సంఘ సమూహములు తలెత్తవచ్చు. దృశ్యమైన సంఘము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సార్వత్రికమైనది ఎందుకనగా ప్రజలు దేవునితో నిబంధన సంబంధం కలిగియుండు ప్రతి చోట, సంఘం క్రీస్తు ఆధిపత్యము క్రింద, పరిశుద్ధాత్మ ఐక్యతతో ఉనికిగలదై యుంటున్నదని ప్రొటెస్టెంటువారు పట్టుబడుతుంటారు.

క్రీస్తు యొక్క సార్వత్రిక సంఘములో భాగంగా ఏ సంఘాన్ని హత్తుకొనియుండాలనేది ఈ రోజుల్లో అనేక మంది క్రైస్తవులు ఎదుర్కొంటున్న అత్యంత సర్వసామాన్యమైన సమస్యయైయున్నది. ప్రపంచంలోని అనేక ప్రదేశాలలో, క్రైస్తవ సంఘాలై యున్నారని స్వాధికారంతో చెప్పుకొనెడినానా విధములైన సంఘాలు ఎన్నో ఉన్నాయి గనుక సద్భావనగల క్రైస్తవులు తరచుగా రెండింటిలో ఏదో ఒక విపరీత స్థాయికి వెళ్తున్నారు. వారు తమ హృదయాలను సువిశాలంగా తెరచి క్రైస్తవ సంఘమని చెప్పుకొనెడి ఏ సంఘాన్నైనా హత్తుకుంటున్నారు, లేదా సంఘమని సంకుచితంగా నిర్వచింపబడిన సమూహమునకు లేక శాఖోపశాఖకు చెందినవారిని తప్ప మిగిలిన ప్రతి ఒక్కరిని వారు ప్రక్కనబెట్టేస్తున్నారు.

ఈ సంక్లిష్ట పరిస్థితికి సహాయకరంగా ఉండగల ఒక పరిష్కారము సంఘానికి సంబంధించిన మూడు సాంప్రదాయికమైన సంకేతములలో కానవచ్చు. ఈ సంకేతాలు 17వ శతాబ్దములో స్కాట్లాండ్ దేశానికి చెందిన జాన్ నాక్స్ గారిచేత రూపొందించబడినవి, కాని అవి అతని కాలములోని అనేక ప్రొటెస్టెంటు సంఘాల ఆలోచనా ధోరణులకు ప్రాతినిధ్యం వహించాయి. అతిముఖ్యంగా, దృశ్యమైన సార్వత్రిక సంఘమునకు సంబంధించిన యథార్థమైన సంఘ సమూహాలేవో, అలా ఉన్నట్టు నటిస్తూ వంచించు సంఘ సమూహాలేవో భేదాన్ని గుర్తించగలుగునట్లు, ఈ సంకేతాలు క్రైస్తవులకు సహాయకరంగా ఉంటున్నాయి.

> సంఘం ఏ స్థితిలో, ఏ దశలో ఉన్నదో కనుగొనగలుగునట్లు సంఘమునకు కొన్ని చిహ్నములుండుట అత్యావశ్యకమయ్యింది, ఎందుకనగా నిజానికి, ఏ సమూహమైనా తమను తాము సంఘమని పిలుచుకొనవచ్చు. 16వ శతాబ్దములో తలెత్తిన సంఘ సంస్కరణ వంటి, దేవశాస్త్ర సంబంధమైన గొప్ప సంక్షోభకరమైన పరిస్థితులలో, "నిజమైన సంఘము ఎక్కడ కనబడుతుంది?" అనేది పెద్ద ప్రశ్న అవుతుంది. గనుక ఉదాహరణకు, సంఘ సంస్కరణకర్తలు, సంఘము యొక్క గుర్తులను అతి జాగ్రత్తతో నిర్వచిస్తూ, "అది మన కనుల ఎదుట నుండు చిహ్నము కాదని" చెప్పారు. అది కట్టబడిన కట్టడము యొక్క భవననిర్మాణ కౌశలము కాదు. అన్నిటి కంటె మొదట, ఆ సంఘములో దేవుని వాక్యం బోధింపబడుతుందా, లేదా అన్నదే ముఖ్యం. దేవుని వాక్యం సరిగా బోధింపబడు ప్రతి చోట, సంఘమున్నదని అర్థమవుతుంది. ఎక్కడెక్కడైతే సంఘ ఆచారములు మరియు సంఘ సంస్కారములు సరైన విధంగా నిర్వహింపబడుతుంటాయో, అక్కడ సంఘమున్నదని తెలిసిపోతుంది. అటుతరువాత కాలంలో, సంఘ క్రమశిక్షణ ఈ గుర్తులలో, ముఖ్యమైనదయ్యింది, మరియు క్రమశిక్షణకు సంబంధించిన ఈ గుర్తు లేనట్లయితే సంఘము యొక్క పవిత్రత పరాజయం పాలైనట్లే అనియు, ఈ విధంగా సంఘము దాని నిజాయితీని మరియు గుర్తింపును కోల్పోతుందనే గ్రహింపు ఏర్పడుతుంది.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లార్, జూ.

పైన పేర్కొనినట్లు, దృశ్యమైన సార్వత్రిక సంఘము యొక్క ఈ మూడు సాంప్రదాయిక సంకేతాలను ఒక్కొక్కదానిని ఇప్పుడు వివరంగా చూద్దాము, దేవుని వాక్యం బోధింపబడుటతో మొదలుపెట్టుదాము.

దేవుని వాక్యమును తన సొంత సొత్తుగా కలిగియుండుటకు, దాని అర్థవివరణ చెప్పుటకు, దానిని అన్వయించుటకు లేదా ప్రచురము చేయుటకు మినహాయింపైన స్వాధికార హక్కుగల సంఘముగాని లేదా శాఖోపశాఖగాని ఏదియు లేదు. లేఖనములకు అర్థవివరణ చెబుతూ, వాటిని ఉపదేశించడానికి వారికి మాత్రమే మినహాయింపైన హక్కున్నదని కొన్ని సంఘాలు మరియు శాఖోపశాఖలు స్వాధికారంతో చెప్పుకుంటాయి. బైబిలును గూర్చి వారికున్న గ్రహణశక్తిని ఇతరులందరు కలిగియున్నదాని కంటె నిజమైనదానిగా చేయు ప్రత్యేక జ్ఞానోదయము వారికి మాత్రమే కలదని మరి కొన్ని సంఘాలు చెప్పుకుంటాయి. కాని ఏ సంఘమైనను, దేవుని వాక్యమును బోధించుటతో సహా, ఈ గుర్తులలో దేనినైనను సంపూర్ణంగా కనుపరచడం లేదు. దేవుడు బైబిలును దృశ్యమైన సంఘమంతటికి అనుగ్రహించాడు. మరియు మనము బైబిలును సరిగా అర్థం చేసికొనగలుగునట్లు ఆయన పరిశుద్ధాత్మను దృశ్యమైన సంఘమంతటికి అనుగ్రహించాడు. ఈ విషయాలను మనము 1 తిమోతి 3:15, హెబ్రీ 4:11-13 మరియు హెబ్రీ 6:4-6లో చూడవచ్చు. అంతమాత్రమేగాక, మనము మత్తయి 28:20, 1 తిమోతి 4:16, 2 తిమోతి 2:15, 2 తిమోతి 3:14-17లో గమనిస్తున్నట్టు, దృశ్యమైన సంఘం దేవుని వాక్యమును చదువవలెను, గ్రహించవలెను, మరియు ఉపదేశించవలెనని లేఖనము ఈ సంఘాన్ని మొత్తంగా హెచ్చరిస్తుంది.

బాప్తిస్మమిచ్చుట మరియు ప్రభువు భోజనములో పాల్గొనుటయను సంఘ సంస్కారములను సరైన విధంగా ఆచరించుట సంఘము యొక్క రెండవ గురుతైయున్నది. ఈ సంస్కారములు కేవలము ఒక శాఖోపశాఖకు లేదా మరొక శాఖోపశాఖకు చెందినవి కావు, కాని దృశ్యమైన సంఘం మొత్తానికి చెందినవైయున్నవి.

సంఘ సంస్కారములను లేఖనముల ప్రకారం నిర్వహించడం దృశ్యమైన సంఘములో ప్రతి సమూహము యొక్క ప్రత్యేకార్హత మరియు బాధ్యతయైయున్నది. బాప్తిస్మమిచ్చుటను గూర్చి మత్తయి 28:19లో యేసు సెలవిచ్చిన మహా ఆదేశంలోను, 1 కొరింథీ 1:13-17లోని బాప్తిస్మమును గూర్చిన పౌలు బోధలోను ఈ వివరాలు మనకు లభిస్తాయి. లూకా 22:15-20లో, ప్రభువు రాత్రి భోజన సంస్కారమును యేసు వ్యవస్థాపించిన విషయంలో కూడా ఈ విషయాన్ని మనము గమనించవచ్చు, ఈ భోజనము తన రాజ్యమంతటి కొరకైనదని, నిబంధన ప్రకారమైన ఆయన ఆధిపత్యం క్రింద చేరియున్న వారందరికొరకైనదని అచ్చట యేసు సూచించాడు. ఇటువంటి వాక్యభాగాలను బట్టి, ప్రొటెస్టెంటు సంఘాలలోని అధిక శాతం, ఇతర సంఘముల మరియు శాఖోపశాఖల సంస్కారములను గుర్తిస్తూ వాటిని రూఢిపరుస్తున్నాయి.

విధ్యుక్తంగా వ్యావహారికమైన సంఘ క్రమశిక్షణ, ఉదాహరణకు సమాజంలో నుంచి వెలివేయుట, దృశ్యమైన సార్వత్రిక సంఘము యొక్క మూడవ సాంప్రదాయికమైన గురుతైయున్నది.

విధ్యుక్తంగా వ్యావహారికమైన సంఘ క్రమశిక్షణ, మరి ముఖ్యంగా వెలివేయబడుటను, ఏ క్రైస్తవుడును ఆనందంగా ఆస్వాదించడు. ఈ కారణాన్ని బట్టి సంఘాలు విధ్యుక్త సంఘ క్రమశిక్షణను తరచుగా అమలుచేయడం లేదు. సహజంగానే, మత్తయి 13:24-30లో గల గోధుమలు మరియు గురుగులను గూర్చిన ఉపమానములో మనము చూచుచున్నట్టు, ఓరిమి సహితం బైబిలు సంబంధమైన నిర్బంధాజ్ఞయైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయినను క్రమశిక్షణకు దాని ప్రాముఖ్యత ఉన్నది. సంఘ సభ్యులలో ఒకరు చేసే పాపం, క్రమశిక్షణ తప్పనిసరిగా అమలు చేయాల్సినంత భాధాకరమైనదైయుండు సందర్భాలుంటాయి — మరి ముఖ్యంగా అట్టి పాపం సంఘానికే అపాయం కలిగిస్తూ, దాని పేరు ప్రతిష్ఠలను అపఖ్యాతిపాలుచేయు పరిస్థితులు ఏర్పడుతాయి. ఇటువంటి సమయాలలో, సంఘాన్ని కాపాడటానికి మరియు తప్పు చేసిన వ్యక్తి మారుమనస్సు నొందునట్లు చేయడానికి క్రమశిక్షణ ఉద్దేశింపబడింది. క్రమబద్ధమైన క్రమశిక్షణ గూర్చినవి లేఖన సంబంధమైన ఆధారాలు మత్తయి 16:19, మత్తయి 18:18, యోహాను 20:23, మరియు తీతు 3:10 వంటి వాక్యభాగాలలో కనబడును. 1 కొరింథీ 5:1-13లో ఇట్టి క్రమశిక్షణ అమలుచేయబడినట్టు మనము చూడవచ్చు. దృశ్యమైన సంఘము మొత్తం క్రీస్తునకు చెందియున్నది మరియు అది ఇహలోకంలో ఆయన ప్రతినిధియైయున్నది గనుక, కంటికి కనబడు సంఘములోని ప్రతి ఒక్కరు క్రీస్తు భక్తులకు కాపుదలనిస్తూ, సంఘ క్రమశిక్షణను సరైన రీతిలో అమలు చేయడం ద్వారా ఆయన గౌరవమును ప్రతిరక్షించుట ముఖ్యమైయున్నది.

ఈ రోజుల్లో సహితం సంఘము యొక్క గురుతులను గూర్చి యోచించడం మనకు ముఖ్యమైయున్నది. మన సొంత సంఘ సమాజములు దృశ్యమైన సార్వత్రిక సంఘము యొక్క హద్దుల లోపలే, క్రీస్తు ఆధిపత్యం క్రింద దేవునితో గల నిబంధనలో నిలిచియుండునట్లు నిశ్చయపరచుకొనుటకు అవి మనకు సహాయకరంగా ఉంటాయి. నిజ క్రైస్తవులైయున్నట్టు నటిస్తూ వంచించు సభ్యులను మరియు సంఘ శత్రువులను గుర్తించుటకును, ఇటువంటి గుంపులకు దూరంగా ఉండవలెనని క్రైస్తవులను మనము హెచ్చరించునట్లును, ఈ అబద్ధ గుంపులు మన ప్రభువైన యేసునకు మరియు ఆయన సువార్తకు ప్రతినిధులు కావని మనము లోకమునకు ప్రచురము చేయగలుగునట్లును, అవి మనకు సహాయం చేస్తాయి. పరిచర్యలలో నిమగ్నమైన శాఖోపశాఖలకు చెందిన మనమందరము కలిసి పనిచేయునట్టు అవి మనలను ప్రోత్సహిస్తాయి. క్రీస్తు శరీరము మన సంఘములకే లేదా శాఖోపశాఖలకు పరిమితమైనది కాదు, కాని క్రీస్తు సువార్త ప్రకటింపబడుతున్న ప్రతి చోట ప్రపంచమందంతటను సార్వత్రికంగా విస్తరించియున్నదని మనము గుర్తించినప్పుడు, దృశ్యమైన సంఘములోని భాగమైయున్న ప్రతి ఒక్కరిని ఆలింగనము చేసికొనుటకు మనము ప్రోత్సహింపబడుదుము.

దృశ్యమైన సంఘము యొక్క సార్వత్రిక స్వభావమేమిటో తెలుసుకున్నాము, గనుక అదృశ్యమైన సంఘ సార్వత్రికమైనదైయున్న కొన్ని విధానాలను గూర్చి ఆలోచన చేద్దాము.

## అదృశ్యమైన సార్వత్రిక సంఘము

సార్వత్రికమును గూర్చిన మన అవగాహనను, అదృశ్యమైన సంఘమును గూర్చిన గ్రహింపుతో జోడించినప్పుడు, అదృశ్యమైన సార్వత్రిక సంఘమును ఈ క్రింది విధంగా నిర్వచించవచ్చు: రక్షణ నిమిత్తమై క్రీస్తుతో సమైక్యమైయున్న సకల యుగములందలి సకల జనులు అదృశ్యమైన సార్వత్రిక సంఘమైయున్నారు. మనము చెప్పుకున్నట్టు, అదృశ్యమైన సంఘము, దృశ్యమైన సంఘము యొక్క ఉప విభాగమైయున్నది, గనుక అదృశ్యమైన సంఘములోని ప్రతి ఒక్కరు క్రీస్తు ఆధిపత్యం క్రింద, నిబంధననుబట్టి దేవునితో సంబంధం గలవారైయున్నరనే విషయం కూడా వాస్తవమైయున్నది. కాని అదృశ్యమైన సంఘానికున్న తేడాను వివేచింపగలుగునట్లు, ఇది దృశ్యమైన సంఘానికి ఎలా భిన్నమైనదైయున్నదోయను విషయంపై మాత్రమే మన నిర్వచనము దాని దృష్టిని నిలుపుతున్నది.

అదృశ్యమైన సంఘము యొక్క సార్వత్రికమును గూర్చి అనేక విధానాలలో చెప్పుకొనవచ్చు, కాని మనము ప్రధానంగా రెండింటిపై మాత్రమే మన దృష్టినుంచుదాము. మొదటిది, అదృశ్యమైన సంఘము సార్వత్రికమైనదైయున్నది ఎందుకనగా, రక్షకుడొక్కడే ఉన్నాడు. రెండవదిగా, అదృశ్యమైన సంఘము సార్వాత్రికమైనదై యున్నది ఎందుకనగా, ఆ రక్షకుని యొద్దకు మనలను నడిపించేది ఒక్కటే నిజమైన మార్గమున్నది. రక్షకుడొక్కడే అనే విషయాన్ని ముందుగా చూద్దాము.

### రక్షకుడొక్కడే

యేసు క్రీస్తు, సమస్త మానవాళికి అందుబాటులో నున్న అద్వితయుడైన రక్షకుడని లేఖనము స్పష్టంగా ఉపదేశిస్తుంది. మనలను రక్షించడానికి ఎప్పుడైనాగాని శక్తి కలిగియుండినవాడు ఆయన ఒక్కడే, మరియు ఎప్పటికైనాగాని రక్షించగలవాడు కూడా ఆయన ఒక్కడే. అపొ 4:12లో పేతురు ఈ క్రింది విధంగా ఉద్ఘాటించి పలుకుతున్నాడు:

> మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను (అపొ 4:12).

మానవ జాతికి అందుబాటులో ఉన్న ఏకైక రక్షకుడు, యేసు క్రీస్తు మాత్రమే. ఈ సత్యమును మన ప్రభువు యోహాను 14:6లో తానే ప్రచురము చేస్తూ, ఇలా సెలవిచ్చాడు:

> నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు (యోహాను 14:6).

> ఎందుకు యేసు మాత్రమే మనలను రక్షించగలవాడైయున్నాడు? ఎందుకంటే, రక్షకుడైనవాడు పరిపూర్ణుడైన మానవుడును, పరిపూర్ణుడైన దేవుడునైయుండాలి, గనుక మన స్థానంలో ఉండునట్లు, మనకు బదులుగా బలియాగమైయుండునట్లు, మనకు ప్రత్యామ్నాయమై యుండునట్లు, యేసు పరిపూర్ణుడైన మానవుడైయుండవలసి వచ్చింది. ఈ పాత్రను నెరవేర్చగలిగినవాడు యేసు మాత్రమే అయ్యున్నాడు. సహజంగానే, దావీదు వంశపు సింహము దేవుని మెస్సీయయై యుండుటకు, అభిషిక్తుడైనవాడై యుండుటకు దేవుడు నియమించినప్పుడు, విమోచనా చరిత్ర కోసం ఇది సంసిద్ధం చేయబడింది. దావీదు తరువాత రావలసియుండిన గొప్ప రాజు యేసే, ఈ అధికార హోదాను యేసే నిర్వహిస్తున్నాడు, గనుక యేసు రాకడకు పాత నిబంధన అంతా మనలను సిద్ధం చేస్తుంది. కాబట్టి, ఆయన తన ప్రజలను వారి పాపము నుంచి సంపూర్తిగా రక్షించుటకు అవసరమైయున్న ప్రమాణములను క్రీస్తు మాత్రమే నెరవేర్చుతున్నాడు.
>
> — డా. జాన్ ఫ్రేమ్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు, ప్రెస్బిటేరియనులు, బాప్టిస్టువారు, ఆంగ్లికనులు, మెథడిస్టులు, లూథరనులు, రోమన్ కథోలిక్కులు, ప్రాచ్య సనాతనాచార సంఘస్థులకు, మరియు దృశ్యమైన సంఘమునకు సంబంధించిన ప్రతి ఒక్క శాఖోపశాఖకు చెందిన ప్రతి ఒక్కరికి రక్షకుడైయున్నాడు.

అదృశ్యమైన సంఘం ఒకే ఒక్కటున్నది ఎందుకనగా రక్షింపబడిన ప్రతి ఒక్కరు ఒకే యేసుతో, ఒకే రక్షకునితో ఐక్యమైయున్నారు. మన ఐక్యతకు మూలాధారం ఆయనే. ఆయన తానే విభజింపబడనివాడైయున్నాడు గనుక, మనము కూడా విభజింపబడనివారమైయున్నాము.

మనలను యేసు నొద్దకు నడిపించేది ఒకే ఒక్క నిజమైన మతము ఉన్నదనేది, అదృశ్యమైన సంఘము సార్వత్రికమైనదైయున్నదనే వాస్తవమునకు సంబంధించిన రెండవ అభిప్రాయమైయున్నది.

## ఒకే మతము

క్రైస్తవ్యము ప్రాథమికంగా ఒక రక్షణ విధానం కాదు, కాని దేవునితో గల నిబంధన సంబంధమైయున్నదని తెలుసుకొనడం ముఖ్యం. అనగా, ఇతర మతములవలెగాక, క్రైస్తవ్యము ముఖ్యముగా రక్షణ సంపాదించుకొనడానికి అనువైన ఒక పద్ధతి కాదని మరొక మాటలో చెప్పుకొనవచ్చు. దానికి బదులుగా, అది దేవునికిని ఆయన ప్రజలకును మధ్య గల సంబంధమైయున్నది. అవును, మనలను దేవునితో సరైన సంబంధంలో ఉంచడానికి విశ్వాసం కీలకమైన సాధనమైయున్నది. కాని పెద్ద ప్రశ్న ఏమనగా: నీవు దేవుని యెదుట నిలువబడునప్పుడు నీ గుర్తింపు ఏమైయుంటుంది? దేవుని రాజ్యములో నీవొక విశ్వసనీయమైన పౌరుడవైయున్నావా? దేవుడు నిన్ను చూచినప్పుడు, క్రీస్తు యొక్క నిబంధన రక్తములో దాగియున్న ఒకరిని ఆయన నీలో చూచునా? లేక ఆయన శత్రువుల రాజ్యములో నీవొక పౌరుడవైయున్నావా? నీవు దేవుని యెదుట నీ సొంత యోగ్యత ఆధారంగా, నీ సొంత పాపమునకు జరిమానా చెల్లించవలసినవానిగా నిలువబడువాడవై యున్నావా?

విచారకరంగా, తప్పుడు మతములను అవలంబిస్తున్నవారు శత్రు రాజ్య సభ్యులు. వారు దేవుని నిబంధన ప్రజలలో భాగం కారు, కాబట్టి వారు క్రీస్తునకు సంబధించినవారు కారు మరియు క్రీస్తునకు సంబంధించినవారైయుండజాలరు. క్రైస్తవ్యము మాత్రమే రక్షకుని యొద్దకు చేరగల మార్గమును సమకూర్చగలదు. అందుచేత ఇతర మతములకు సమంధించినవారు లేదా ఆ మతములు సదుద్దేశములు గలవైయున్నప్పటికిని, ఎవరైనాగాని ఇతర మతముల ద్వారా రక్షింపబడగలరనే సాధ్యతను బైబిలు సంబంధమైన క్రైస్తవ్యము అంగీకరించదు.

> మనకు తెలిసినట్టుగా, కొన్ని పర్యాయాలు వాటి పరిమాణమునుబట్టి మరియు వాటి ప్రభావమునుబట్టి "ప్రపంచములోనే గొప్ప మతములు" అని పిలువబడే క్రైస్తవేతర మతములు అనేకమున్నాయి. మరియు ఒకడు క్రైస్తవుడు కాడు, కాని ప్రపంచములోని ఇతరమైన ఈ గొప్ప మతాలలో ఏదో ఒకదానిలో అతడు నమ్మకంగా జోక్యముగలవాడై యుంటున్నాడు మరియు అతడు ఆ నిర్దిష్ట మతము యొక్క సిద్ధాంతములను మరియు అభ్యాసములను అంకిత భావంతో అనుసరిస్తున్నాడు, వాటి అభ్యాసములలో వాడు చిత్తశుద్ధిగలవాడై యున్నట్లయితే, మరియు వాడు క్రీస్తును అంగీకరించనప్పటికిని — బహుశా వాడు క్రీస్తును గూర్చి ఎన్నడు వినకుండవచ్చు — వాడు పరలోకమునకు వెళ్తాడా అని తరచుగా ప్రశ్నింపబడుతుంది. అది సరే, అయితే ఈ విషయమును గూర్చి బైబిల్

> స్పష్టంగా తెలియజెప్పుతుంది. యోహాను 14:6లో యేసు ఈ నిర్దిష్ట విషయమై సువిదితమైన సమాధానమిచ్చాడు. ఆయన తనను గూర్చే, "నేనే మార్గమును, నేనే సత్యమును, మరియు నేనే జీవమును" అని సెలవిచ్చాడు మరియు ఈ మాటలు చాలినంత స్పష్టంగా లేనట్లయితే ఆయన, "నా ద్వారానే తప్ప, యెవడును తండ్రి యొద్దకు రాడు" అని కూడా సెలవిచ్చాడు.
>
> — డా. డొనాల్డ్ విట్నె

> దేవుని సమిష్టి కృపనుబట్టి మనము ప్రజలందరి జీవితాలలో, వారు ఏ మతానికి సంబంధించినవారైనప్పటికిని, సకల విధములైన మంచితనమును చూడవచ్చు. కాని ఇదే ప్రజలందరి జీవితాలలో కీడును కూడా మనము గమనించగలము గనుక మనము దేవుని పరిశుద్ధతను మరియు మానవుల పతన పరిస్థితిని గుర్తించగలిగినట్లయితే, దేవుని యెదుటకు వచ్చి ఆయనతో సంబంధము కలిగియుండటానికి కేవలము నీతి నియమాలతో కూడిన ప్రవర్తన కంటే ఎంతో ఎక్కువైనది అవసరమవుతుందనే విషయం మనకు తేటతెల్లమవుతుంది. మన పాపిష్ఠి పరిస్థితిలో దేవునికి ప్రీతికరమైనది మనము దేనినైనను, ఎన్నడైనను చేయజాలము. కాబట్టి మనకు ఒక విమోచకుడు మరియు ఒక రక్షకుడు ఆవశ్యకమైయున్నాడు, కేవలము మతపరమైన అభ్యాసములు కావు. మరియు యేసు ఒక్కడే, మానవుడు కోల్పోయిన సంబంధమును తిరిగి దేవునితో స్థాపించుకొనుటకుగల మార్గమును సమకూర్చగలడు.
>
> — డా. కే. ఎరిక్ థోయెన్స్

మనము ఇది వరకు చెప్పుకున్నట్టు, అదృశ్యమైన సంఘములోని సజీవులైన సభ్యులు, సాధారణంగా దృశ్యమైన సంఘములోని సభ్యులైయుందురు. ఈ హేతువును బట్టి, దృశ్యమైన సంఘము వెలుపటినున్నవారికి రక్షణ సామాన్యంగా సాధ్యం కాదనే విషయాన్ని అనేక మంది దేవశాస్త్ర పండితులు సూచించారు. అనగా, ఒకడు దృశ్యమైన సంఘములో భాగం కానట్లయితే, వాడు రక్షింపబడుటకు సామాన్య అవకాశం లేదని మరో మాటలో చెప్పుకొనవచ్చు.

ఆది సంఘ పితామహుడు సిప్రియన్, క్రీ.శ. 200-258లో జీవించినవాడు, ఆన్ ది యూనిటీ అఫ్ ది చర్చ్ అనే తన రచనలో ఇలా వ్రాస్తున్నాడు:

> సంఘము నుంచి వేరై వ్యభిచారిణిని ఆశ్రయించిన ప్రతివాడు, సంఘము యొక్క వాగ్దానముల నుంచి వేరైనట్లే; క్రీస్తు అనుగ్రహించు బహుమానములను పొందడానికి, క్రీస్తు సంఘమును విడిచిపెట్టు ప్రతివాని పరిస్థితి కూడా ఇంతే. వాడొక పరదేశి; వాడొక దేవదూషకుడు; వాడొక శత్రువు. సంఘమును తన తల్లిగా కలిగియుండనివాడు, ఇకమీదట దేవునిని తండ్రిగా కలిగియుండజాలడు.

ఇక్కడ, సిప్రియన్ దృశ్యమైన సంఘమును వదిలిపెట్టి వెళ్లిపోయిన వారికి వ్యతిరేకంగా తర్కించుచుండెను. ఒకడు దృశ్యమైన సంఘములో భాగమైయుంటే తప్ప, వాడు క్రీస్తు అనుగ్రహించు ప్రతిఫలములను స్వీకరించడానికి అదృశ్యమైన సంఘములో ప్రవేశింపజాలడనే విషయాన్ని ఆయన సూచించుచుండెను. ఈ వాదన కంటికి కనబడు సంఘము దేవునితో కూడా నిబంధన సంబంధం గలదై యుండుటను గూర్చి మనము చెప్పుకున్న విషయంతో పొంతనగలదైయున్నది.

రక్షణయే దేవుని నిబంధన సంబంధమైన ఒక ఆశీర్వాదమనేది వాస్తవమైన విషయమైయున్నది. ఈ విషయాన్ని మనము యిర్మీయా 31:31-34, లూకా 1:69-75, రోమా 11:27, హెబ్రీ 7:22-25, మరియు అనేక ఇతర వాక్యభాగాలలో కూడా చూడగలము. ఉదాహరణకు, యేసు ప్రభువు రాత్రి భోజన సంస్కారమును స్థాపించుచుండిన సందర్భంలో, లూకా 22:20లో సెలవిచ్చిన వాక్కులను గమనించండి:

> **ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైన క్రొత్త నిబంధన (లూకా 22:20).**

యేసు పట్టబడిన రాత్రి, మన పాపముల ప్రాయశ్చిత్తార్థమై ఆయన చిందించనైయుండిన రక్తము ఒక నిబంధనయై యుండునని ఆయన సెలవిచ్చాడు. అనగా, క్రీస్తు రక్తములోని రక్షణ ఆయన నిబంధన ద్వారా మాత్రమే ప్రాప్తించునని మరో మాటలో చెప్పుకొనవచ్చు.

దేవుని నిబంధన దృశ్యమైన సంఘముతో చేయబడినందు వలన, రక్షణ సాధారణంగా దృశ్యమైన సంఘము ద్వారా కలుగుతుంది. దృశ్యమైన సంఘములోని సభ్యులు విశ్వసించినప్పుడు, లేదా దృశ్యమైన సంఘము సువార్తీకరణము ద్వారా క్రీస్తు కొరకు నూతన ఆత్మలను సంపాదించినప్పుడు ఇది జరుగుతుంది. సహజంగానే, సంఘము వలన ఎటువంటి పరస్పర ప్రభావము లేకుండా కూడా కొన్ని పర్యాయాలు ప్రజలు రక్షింపబడుదురు. కాని ఇలా జరిగినప్పుడు, ఏదో ఒక విశేషమైన విషయం — అసాధారణమైన సంగతి — సంభవిస్తూ ఉన్నదని గుర్తించడం చాలా ముఖ్యం.

అదృశ్యమైన సంఘము సార్వత్రికమైనది గనుక, దేవుని నిబంధన యెడల విశ్వసనీయులై యుండువారు మాత్రమే రక్షింపబడగలరు. ఇతర మతములకు సంబంధించిన వారు వారి సొంత మతముల ప్రమాణముల ప్రకారం మంచివారైయుండుట ద్వారా పరలోకములో ప్రవేశించుదురను నిరీక్షణ లేదు. మనము సువార్త ప్రకటించక తప్పదు. అద్వితీయ రక్షకుని గూర్చి మనము ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. ఏకైక నిబంధన సమాజములోనికి, ఇహలోక దేవుని రాజ్యములోనికి, మనము వారిని తీసికొని వచ్చి, వారు ఈ రాజ్యమునకు ప్రభువు మరియు రాజునైన వానిని ప్రేమిస్తూ ఆయనకు లోబడవలెనని వారికి బోధింపవలసియున్నది. అదృశ్యమైన సంఘము యొక్క సార్వత్రికత, రక్షింపబడిన మనకందరికి ఒక గొప్ప ప్రోత్సాహమైయున్నది — అది క్రీస్తునందు మనకు గల సంఘీభావమైయున్నది. కాని యింకను క్రీస్తునంగీకరించని ప్రతి వానికి అదొక భయంకరమైన హెచ్చరిక కూడా అయ్యినది.

సంఘమును గూర్చి మనము చదువుకొనుచున్న పాఠంలో ఇంత వరకు, సంఘము దేవుని ఆమోదమైయున్నదని మనము నేర్చుకున్నాము, మరియు సంఘము పరిశుద్ధమైనది మాత్రమే కాదు కాని అది సార్వత్రికమైనదైయున్నదని కూడా తెలుసుకున్నాము. ఇప్పుడు, మనము చివరి పెద్ద అంశమునకు వచ్చియున్నాము: సంఘము పరిశుద్ధుల సహవాసమైయున్నదనే ఆలోచన.

# సహవాసము

మనము పరిశుద్ధ, పరిశుద్ధము లేక పరిశుద్ధత అనే పదము విషయమై చర్చించినప్పుడు, పరిశుద్ధులు అనే పదం సాధారణమైన రీతిలో దృశ్యమైన సంఘములో సభ్యులైయున్న ప్రతి ఒక్కరిని సూచిస్తుందనియు, ప్రత్యేకమైన రీతిలో అదృశ్యమైన సంఘములో సభ్యులైయున్న ప్రతి ఒక్కరిని సూచిస్తుందనియు తెలుసుకున్నాము. కాబట్టి, ఇప్పుడు మనము పరిశుద్ధుల సహవాసమును గూర్చి చర్చించుచుండగా, మనమింకను అన్వేషించని పదముపై, అనగా సహవాసముపై మన దృష్టిని కేంద్రీకరించుదాము.

అపొస్తలుల విశ్వాస ప్రమాణము యొక్క ప్రాచీన గ్రీకు భాషాంతరీకరణములలో, సహవాసము అనే పదము కోయినొనియ (*κοινωνία*) అయ్యున్నది. సంఘ సభ్యుల మధ్య గల సహవాసమును, ముఖ్యంగా వారు దేవునితో కూడా కలిగియున్న ఐక్యత ద్వారా ఏర్పడిన సహవాసమును సూచించడానికి లేఖనము ఈ పదమును ప్రయోగిస్తుంది. దీనిని మనము అపొ 2:42, 2 కొరింథీ 13:14, మరియు 1 యోహాను 1:3 మున్నగు వాక్యభాగాలలో చూడవచ్చును.

పంచుకొనుటను, తరచుగా వస్తువులు మరియు డబ్బును పంచుకొనుటను సూచించుటకు కూడా క్రొత్త నిబంధన కోయినొనియ (*κοινωνία*) అనే పదమును ప్రయోగిస్తుంది. ఈ విషయాన్ని మనము రోమా 15:16, 2 కొరింథీ 9:13, మరియు హెబ్రీ 13:16లో చూడవచ్చు. ఫిలిప్పీ 1:5 మరియు ఫిలేమోను 6వ వచనంలో వ్రాయబడినట్లు, సువార్తను పంచుకొనుటను — ప్రాథమికంగా సువార్తీకరణములో కాదు, కాని సంఘ సభ్యుల నడుమ పరస్పరం పంచుకొనుటను — వర్ణించడానికి కూడా ఇదే పదం వాడబడుతుంది.

ఈ అభిప్రాయములతో కూడా, విశ్వాస ప్రమాణములో చెప్పబడిన “సహవాసము” అనే పదము సాంప్రదాయికంగా ఈ క్రింద అర్థమును సూచిస్తుందని తెలిసికొనడమయ్యింది; సంఘ సభ్యుల మధ్య గల సహవాసము; కలిగియున్న వస్తువులను సమిష్ఠిగా పంచుకొనుట; దాని పరిణామమును బట్టి, మనతో పంచుకొను వారిపై పరస్పరంగా ఆధారపడుట.

మనము పరిశుద్ధుల సహవాసమును గూర్చి యింకా అన్వేషిస్తుండగా, ఈపాటికి మనకు సుపరిచితమైన ప్రత్యేకతపై మన చర్చను ఆధారం చేసుకుంటాము. మొదటిగా, దృశ్యమైన సంఘము లోపల నుండు సహవాసమును గూర్చి ఆలోచిస్తాము. రెండవదిగా, అదృశ్యమైన సంఘము లోపల నుండు సహవాసమును గూర్చి యోచిస్తాము. గనుక దృశ్యమైన సంఘము లోపల నుండు సహవాసముతో మన చర్చను ప్రారంభించుదాము.

## దృశ్య సంఘము

దృశ్యమైన సంఘములో నెలకొనియుండు సహవాసమునకు అనేక కోణాలున్నాయి, అయితే మనము మూడింటిని మాత్రమే చూద్దాము: మొదటిది, కృపా సాధనములు; రెండవది, ఆత్మ సంబంధమైన వరములు; మరియు మూడవది, భౌతికమైన వస్తువులు. కృపా సాధనములతో మొదలుపెట్టుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కృపా సాధనములు

కృపా సాధనములు దేవుడు తన కృపను తన ప్రజలకు అన్వయించడానికి ఉపయోగించు ఉపకరణములు లేదా పనులు చేసే వ్యవస్థా విధానాలు. జాన్ వెస్లీ, మెథడిస్ట్ సంఘ వ్యవస్థాపకులలో ఒకరు, అనేక క్రైస్తవ సాంప్రదాయములకు సంబంధించిన విశ్వాసములను ప్రతిబింబించు విధంగా ఈ కృపా సాధనములను వర్ణించాడు. మలాకీ 3:7లోని మూల గ్రంథ పాఠమును ఆధారం చేసుకొని తన ప్రసంగం 16లో ఆయన ఈ క్రింది విధంగా రచించాడు:

> "కృపా సాధనములు" అనే పదాన్ని బట్టి అవి దేవుని చేత, ఒక తాత్పర్యముతో, నిరోధించు, నీతిమంతులనుగా తీర్చు, లేదా పరిశుద్ధపరచు కృపను ఆయన మనుష్యులకు తెలియజేయుటకు ఉపయోగపడు సాధారణ మాధ్యమములైయుండుటకు, నియమింపబడిన బాహ్య గుర్తులు, మాటలు, లేక క్రియలు అయ్యున్నవని నేను అర్థం చేసుకుంటున్నాను.

వారి సందర్భ ఆధారంగా, ఆత్మీయ సద్వర్తన నియమావళులు లేదా పవిత్రమైన కార్యములు అని కొందరు పిలచు కృపా సాధనములను గూర్చి "అవి ఎలా పనిచేస్తాయి?" అనే ప్రశ్న నాకు ఎదురైనప్పుడు, నేనెల్లప్పుడు చెప్పదలచే విషయమేమంటే, "అవి పని చేయవు. పనిచేసేది దేవుడే; పనిచేస్తూ ఉండేది దేవుని కృపయే." కాని మనము ఆ కృపను పొంది దానిని అనుభవించునట్లు కృపా సాధనములు మనకు అవకాశములను సమకూర్చును. మన జీవితాలలో పనిచేయుచుండు దేవుని కృప పట్ల శ్రద్ధ వహింపబడునట్లు అవి మన కోసం సమయాన్ని మరియు సదవకాశములను సృష్టిస్తాయి. వాటిని నేను నీళ్ల గొట్టములు అని తలంచుచున్నాను. మనము గొట్టము మరియు నీళ్ల విషయములో తికమకపడకూడదు. మనము పొందాలని ఆశిస్తున్నది, జీవజలము. కాని ఆ జీవజలమును మన వరకు చేరవేయడానికి ఈ గొట్టములు సహాయకరంగా ఉంటాయి. అప్పుడు మనము ఆ నీటిని పుష్కలంగా త్రాగవచ్చు, మనము ఆ జీవజలమును త్రాగుటకు కృపా సాధనములు మనకు తోడ్పడును.

— డా. స్టీవ్ హార్పర్

ఆచరణాత్మకంగా చెప్పుకుంటే, విపత్తులు మరియు శ్రమ, విశ్వాసము, ఔదార్యము, మరియు సహవాసము వంటి వాటితో సహా, దేవుడు తన కృపను మన యెడల కనుపరచడానికి ఉపయోగించే సాధనములు అనేకమున్నాయి. కాని సాంప్రదాయికముగా, దేవశాస్త్ర పండితులు తమ దృష్టిని మూడు నిర్దిష్టమైన కృపా సాధానములపై కేంద్రీకరించారు: దేవుని వాక్యము, బాప్తిస్మము మరియు ప్రభురాత్రి భోజన సంస్కారములు, మరియు ప్రార్థన. ఈ మూడు కృపా సాధనములు కూడా కంటికి కనబడు సంఘమునకు మొత్తంగా, సంఘములోని విశ్వాసులు మరియు అవిశ్వాసులతో సహా, అందరికి చెందియున్నవి.

క్రైస్తవ ఉపదేశమునకు సంబంధించిన సాంప్రదాయికమైన ప్రొటెస్టెంటువారి సారాంశము అయిన వెస్ట్ మినిస్టర్ సంక్షిప్త క్రైస్తవ మత హితోపదేశము, కృపా సాధనములను దానిలోని 88వ ప్రశ్న మరియు జవాబులో ఈ క్రింది విధంగా వర్ణిస్తుంది:

> ప్ర: విమోచన యొక్క ప్రయోజనములను క్రీస్తు మనకు తెలియజేయు బాహ్యా సాధనములేమైయున్నవి?
>
> జ: ఆయన శాసనములు, ముఖ్యంగా వాక్యము, సంఘు సంస్కారములు, మరియు ప్రార్థన, విమోచన యొక్క ప్రయోజనములను క్రీస్తు మనకు తెలియజేయు బాహ్యమైన మరియు సామాన్యమైన సాధనములైయున్నవి; ఇవన్నియు రక్షణ కొరకు ఏర్పరచుకొనబడిన వారికి ఉపయోగపడేవిగా చేయబడుచున్నవి.

ఈ కృపా సాధానముల ప్రయోజనములను గూర్చి లేఖనము మనకు రోమా 10:4, 1 కొరింథీ 10:17, మరియు 1 పేతురు 3:12, 21లో తెలియజెప్పుతుంది.

విమోచన ప్రయోజనములు రక్షింపబడినవారి కొరకు మాత్రమే, అనగా, అదృశ్యమైన సంఘము కొరకు మాత్రమే ఉద్దేశింపబడినప్పటికిని, సంబంధిత శాసనములు దృశ్యమైన సంఘము మొత్తానికి ఉద్దేశింపబడినవి. ఒక విషయం గుర్తుంచుకోండి, అదృశ్య సంఘము అదే అయ్యున్నది: అది అదృశ్యమైనది. ఆ సంఘములో ఎవరెవరున్నారో మనకు తెలియదు. అది దాని సొంత ఆరాధనలను జరిపించదు. దానికి సొంత సేవకులు లేరు. దానికి దాని సొంత సంఘ పరిపాలనా యంత్రాంగము లేదు. ఇవి దృశ్యమైన సంఘము కొరకు నియమింపబడినవి. అదే విధంగా, మనకు అందుబాటులో నున్న కృపా సాధనములన్నియు — మన బోధలు, బాప్తిస్మములు, ప్రభురాత్రి భోజన సంస్కార ఆరాధనలు, మరియు ప్రార్థనలు — ఇతరుల చేత కూడా పాటింపబడవచ్చు. ఇవి కంటికి కనబడును. ఇవి దృశ్యమైన సంఘము సమిష్ఠిగా పంచుకొను విషయములైయున్నవి, కాబట్టి ఇవి దృశ్యమైన సంఘము యొక్క సహవాసములో భాగమైయున్నవి.

కృపా సాధనములు ఎల్లప్పుడు, సాధారణంగా దేవుడు వాటి ద్వారా విమోచన ఆశీర్వాదాలను మన జీవితాలకు అన్వయించు ముఖ్యమైన శాసనములై యుండినవి, గనుక మనము వీటిని సంపూర్ణంగా సానుకూలపరచుకొనవలెను. మనము, ప్రజలలో మారుమనస్సు కలిగించు సువార్తను ప్రకటించవలెను, మరియు జ్ఞానమును పరిపక్వతను కలుగజేయు వాక్యమును బోధింపవలెను. సంఘ సంస్కారములు సువార్తను దృశ్యమైనదిగా ప్రదర్శించి, మనలను దేవుని నిబంధనతో ముద్రించునట్లు వాటిని సంతోషముతో నిర్వహించుకొనవలెను. మనము దేవుని కృప మరియు క్షమాపణ, మనస్సులు మారి క్రీస్తునంగీకరించినవారి పరిపక్వత, పాపమును ఎదురించడానికి అవసరమగు సహాయం, కీడు చేయకుండుటకు కావలసిన కాపుదల, అవసరమైన సమయంలో కాపాడబడి సంరక్షింపబడుట, మున్నగు విషయాలను గూర్చి ప్రార్థించాలి. ఇవి మరియు ఇంకా ఎన్నో ఇతర విధానములన్నిటిలోను, కృపా సాధనములు దృశ్యమైన సంఘము యొక్క విలువైన పరిచారములైయున్నవి.

కృపా సాధనములేగాక, దృశ్యమైన సంఘం ఆత్మ సంబంధమైన వరములను కూడా సమిష్ఠిగా కలిగియున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఆత్మసంబంధమైన వరములు

ఆత్మ సంబంధమైన వరములు, దృశ్యమైన సంఘము మొత్తానికి చెందియున్నవని మనము చెప్పుకొనునప్పుడు, దృశ్యమైన సంఘములోని ప్రతి సభ్యుని అంతరంగములోను పరిశుద్ధాత్మ నివసిస్తున్నాడని మనము చెప్పుకొనడం లేదని అర్థం చేసుకొనుట ముఖ్యం. ఏలయనగా ప్రతి ఒక్కరి పరిస్థితి అలా లేదు. పరిశుద్ధాత్మ విశ్వాసుల అంతరంగములో మాత్రమే నివసిస్తున్నాడు. అలా అయినప్పటికిని, దృశ్యమైన సంఘమును బలపరచు తాత్పర్యంతో పరిశుద్ధాత్మ ఆత్మ సంబంధమైన వరములన్నిటిని ఉపయోగిస్తుంటాడు. కొందరికైతే, వారి పవిత్రీకరణము అధికమవుతుందనియు వారు పరిపక్వత దిశగా ఎదుగుతున్నారనియు ఇది అర్థమిస్తుంది. ఇతరులకైతే, మొదట వారు విశ్వాసములోనికి వచ్చుట అని అర్థమిస్తుంది. కాని అన్ని సందర్భాలలోను, దృశ్యమైన సంఘములోని సభ్యులందరు ఆత్మ సంబంధమైన వరములకు బహిరంగపరచబడుదురు, మరియు వాటిలో ఎంతో కొంత మేరకు పాల్గొనడానికి కూడా అనుమతింపబడుదురు. ఇందు మూలమున, ఆత్మ సంబంధమైన వరములు దృశ్యమైన సంఘము మొత్తం చేత పంచుకొనబడుచున్నవని చెప్పడం సరైనదవుతుంది.

ఆత్మ సంబంధమైన వరములు దృశ్యమైన సంఘమంతటి చేత పంచుకొనబడుతున్నవను విషయం అనేక విధాలుగా చూపింపబడుతుంది. మొదటిది, ఈ వరములు ప్రజా ఆరాధనలలో ప్రయోగింపబడుతున్నాయి. ఈ విషయాన్ని మనము 1 కొరింథీ 14:13-26లో స్పష్టంగా గమనించవచ్చు. రెండవది, సంఘమంతటిని బలపరచడానికి ఈ వరములు ఇవ్వబడినవి. ఈ విషయాన్ని మనము 1 కొరింథీ 12:4-7 మరియు ఎఫెసీ 4:3-13లోను చూడవచ్చు. మూడవది, 1 కొరింథీ 14:21-22లో మనము చదువుతున్నట్లు, అన్యభాషలు సంఘములోని అవిశ్వాసుల విషయంలో సహితం ఒక సంకేతమైయున్నవని పౌలు నిర్దిష్టంగా తెలియజెప్పాడు. నాలుగవది, ఆత్మ సంబంధమైన వరముల వలన ప్రయోజనం పొందుటలో విఫలులగుటను బట్టి సంఘములోని అవిశ్వాసులు ఖండింపబడియున్నారు, ఈ వివరము హెబ్రీ 6:4-6లో వ్రాయబడియున్నది. సంఘము యొక్క ఆత్మ సంబంధమైన వరములలో విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా ఒకే రీతిగా పంచుకొంటారు మరియు పాల్గొంటారని లేఖనము, ఇన్ని విధాలుగా స్పష్టం చేస్తుంది.

దృశ్యమైన ఆధునిక సంఘానికి, కృపా సాధనముల వలెనే, ఆత్మ సంబంధమైన వరములు గొప్ప మేలైయున్నవి. అవి సత్యమును ప్రచురిస్తూ నశించినవారిని క్రీస్తు నొద్దకు నడిపించుటకుగాను ప్రయోజనకరమైయున్నవి. విశ్వాసులు తమ విశ్వాసంలో ఎదుగుచు పరిపక్వత నొందునట్లు సహాయం చేయడానికి అవి ఉపయోగపడును. కనికరము మరియు ఆతిథ్యము వంటివి, అనేక వరములు, దేవుని ప్రజల ఇహలోక అవసరములు తీర్చడానికి ఉపయోగకరమైయున్నవి. పరిశుద్ధాత్మ ఆయన వరములను ప్రజలకు ఇచ్చు ప్రతిసారి, వారు దృశ్యమైన సంఘ సభ్యులలో ఎవరి విషయంలోనైనను వాటిని ఉపసంహరించుకొనక, సభ్యులందరి సమిష్ఠి ప్రయోజనము నిమిత్తము ప్రయోగించునట్లు మనము వారిని ప్రోత్సహించవలెను.

సభ్యులు వారి భౌతిక వస్తువులను ఒకరితో నొకరు పంచుకొను విధానంలో దృశ్యమైన సంఘములో సహితం సహవాసం దాని ఉనికిని చాటుచున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## భౌతిక వస్తువులు

క్రైస్తవులు వారి యొద్ద ఉండిన భౌతిక వస్తువులను కంటికి కనబడుచుండిన సంఘములో సభ్యులు అక్కరలో ఉండిన ఇతరులతో పంచుకొనుచుండిరనేది, బైబిలు మరియు ఆది సంఘములోని సహవాసము లేక కోయినోనియ (*κοινωνία*) అనే పదము యొక్క అర్థములో కొంత భాగమైయుండినది. రోమా 15:26, 2 కొరింథీ 8:4, 2 కొరింథీ 9:13, మరియు హెబ్రీ 13:16లో వ్రాయబడియున్నట్టు, బీదల కొరకు ఇవ్వబడిన చందాలను సూచించడానికి కోయినోనియ (*κοινωνία*) అనే పదం తరచుగా ప్రయోగింపబడింది.

కోయినోనియ (*KOINΩNIA*) అనే పదము వాడబడనప్పుడు కూడా, సహవాసమునకు సంబంధించిన ఈ కోణాన్ని, ఆదిమ క్రైస్తవుల అభ్యాసంలో చూడవచ్చు. ఉదాహరణకు, మనము అపొ 2:44, 45 మరియు అపొ. 4:34, 35లో గమనిస్తున్నట్టు, ఆదిమ క్రైస్తవులు అనేకులు వారి ఆస్తులను అమ్మివేసి, తద్వారా వచ్చిన సొమ్మును సంఘమునకు అప్పగించారు. ఆదిమ సంఘములో వీరులైన కొందరు క్రైస్తవులు, ఇతరులను బానిసత్వములో నుంచి విడిపించడానికి లేదా బీదల సహాయార్థం డబ్బు పోగుచేయడానికి తమ్మునుతామే బానిసత్వములోనికి అమ్ముకున్నారు.

ఆది సంఘ పితామహుడు క్లెమెంతు, క్రీ.శ. 30-100లో జీవించినవాడు, కొరింథీయులకు వ్రాసిన మరియు 1 క్లెమెంతు అని సామాన్యంగా పిలువబడుచుండిన ఉత్తరంలో ఈ అభ్యాసమును గూర్చి వ్రాసాడు. ఈ ఉత్తరములోని 55వ అధ్యాయములో ఈ క్రింది విధంగా వ్రాయబడియుంది.

> ఇతరులను విమోచించునట్లు తమ్మునుతాము బానిసత్వమునకు అప్పగించుకొనిన మనలోని అనేకులను మనమెరుగుదము. తమ్మునుతాము బానిసత్వమునకు అమ్ముకొనుట ద్వారా వచ్చు డబ్బుతో, ఇతరులకు ఆహారము సమకూర్చు నిమిత్తము, తమ్మునుతాము బానిసత్వమునకు సమర్పించుకొనిన అనేకులు కూడా ఉన్నారు.

ఆదిమ సంఘములో సహవాసమునకు సంబంధించిన అవగాహన, విశ్వాసులు ఇతరులను తమ కంటె ఎంతో ఉన్నతమైనవారిగా పరిగణించునంత బలమైనదైయుండినది, గనుక వారు తమ ఆస్తిపాస్తులను పంచుకొనుటకు మాత్రమే కాదు, కాని ఇతరులకు ఇవ్వగలుగునట్లు, వారి స్వాతంత్ర్యమును సహితం త్యాగము చేయుటకు ఇష్టపడుచుండిరి.

పౌలు 2 కొరింథీ 8:3-5లో రచించిన మాటలు వారి ఆలోచనా ధోరణి ఎలా ఉండినదో వివరిస్తాయి. ఆయన వ్రాసిన మాటలను వినండి:

> . . . పరిశుద్ధులకొరకైన పరిచర్యలో పాలుపొందు విషయములోను, మనఃపూర్వకముగా మమ్మును వేడుకొనుచు, వారు తమ సామర్థ్యము కొలదియే గాక సామర్థ్యముకంటె ఎక్కువగాను తమంతట తామే యిచ్చిరని మీకు సాక్ష్యమిచ్చుచున్నాను. ఇదియుగాక మొదట ప్రభువునకును, దేవుని చిత్తమువలన మాకును, తమ్మును తామే అప్పగించుకొనిరి . . . (2 కొరింథీ 8:3-5).

ఈ వాక్యభాగంలో, మాసిదోనియ సంఘముల ఔదార్యమును పౌలు వర్ణిస్తున్నాడు. దృశ్యమైన ప్రభువు యొక్క సంఘముతో పంచుకొనుటలో వారు యింత గొప్ప త్యాగమూర్తులై యుండునట్లు వారిని నడిపించినది వారి అంకిత భావమైయుండినది అని ఆయన వివరిస్తున్నాడు.

అక్కరలో ఉన్నవారితో భౌతిక వస్తువులను పంచుకొనడం దృశ్యమైన సంఘము యొక్క జీవితములో ఒక ముఖ్య భాగమైయున్నది. సంఘం మొత్తం దేవుని ప్రజలే, ఆయన నిబంధన సమాజమే. ఆయన ప్రతి ఒక్కరిని గూర్చి చింతించుచున్నాడు, గనుక ప్రతి ఒక్కరు కూడా ఇతరులను గూర్చి చింతించవలెనని పిలుపునిస్తున్నాడు. ఈ విషయాన్ని మామూలు మాటల్లో చెప్పుకుంటే, మనము కలిగియున్న సమస్తము, దేవునిదే. ఆయన మనలను తన సొత్తుపై గృహనిర్వాహకులనుగా మాత్రమే నియమించియున్నాడు. అనగా, మన ఔదార్యము మరియు ఇచ్చుట దేవుని ప్రజలకు చేయబడు, ప్రభువు పరిచర్య, మరియు లోకమునకు సువార్తను గూర్చిన ఆయన సాక్ష్యమైయున్నదని అర్థం. కాబట్టి, మనము ఆయన యెడల నమ్మదగినవారముగా ఉండగోరుచున్నట్లయితే, ప్రభువు సొత్తును అక్కరలో ఉన్న ఆయన ప్రజలతో పంచుకొనుటను మనము ఆచరణలో పెట్టకుండా ఆపుజేయకూడదు.

దృశ్యమైన సంఘములో నెలకొనియుండు పరిశుద్ధుల సహవాసమును గూర్చి మనము అన్వేషించాము గనుక, అదృశ్యమైన సంఘము పంచుకొను సహవాసమును గూర్చి ఆలోచన చేద్దాము.

## అదృశ్య సంఘము

అదృశ్యమైన సంఘములో నెలకొనియుండు పరిశుద్ధుల సహవాసమునకు సంబంధించిన రెండు ముఖ్య అభిప్రాయములను చూద్దాము. మొదటిగా, విశ్వాసులందరు క్రీస్తుతో పంచుకొను ఐక్యతను గూర్చి చూద్దాము. రెండవదిగా, అదృశ్యమైన సంఘములో ఇతర విశ్వాసులతో మనము పంచుకొను ఐక్యతను గూర్చి మాట్లాడదాము. మనము క్రీస్తుతో కూడా కలిగియున్న ఐక్యతతో మొదలుపెడదాము.

### క్రీస్తుతో ఐక్యత

విశ్వాసులు క్రీస్తుతో కూడా ఏకమైయున్నారని క్రొత్త నిబంధన తరచుగా పేర్కొంటుంది. విశ్వాసులు "క్రీస్తునందు," లేదా "యేసునందు," లేదా "ఆయనలో ఉన్నారని" చెప్పడం ద్వారా, ఈ అభిప్రాయము అత్యంత సామాన్యముగా నివేదింపబడుతుంది. మరొక ప్రక్క ఈ ఐక్యత తండ్రి యెదుట, ముఖ్యంగా తన మరణము మరియు పునరుత్థానములలో, యేసు విశ్వాసులకు ప్రతినిధిగా నిలుస్తున్నాడని అర్థమిస్తుంది. కాని మరొక ప్రక్క విశ్వాసులు యేసుకు అతి ప్రధానమైన రీతిలో గుప్తముగా ఐక్యపరచబడియున్నారని అర్థమిస్తుంది. యేసు విశ్వాసులలో నివసిస్తున్నాడు, మరియు వారు ఆయనయందు నివసిస్తున్నారు.

> మనము క్రీస్తుతో కూడా ఏకమైయున్నాము; మనము ఆయనవారమనేది అపొస్తలుడైన పౌలు యొక్క ప్రధాన బోధలలో ఒకటని నేను నమ్ముతున్నాను. బైబిలు సంబంధమైన ప్రత్యక్షతలన్నిటిని మనము గమనించినప్పుడు, మనము ఆదాములోనైనా ఉన్నాము లేదా క్రీస్తునందున్నామని బైబిలు బోధిస్తుందని నేను విశ్వసిస్తున్నాను. సహజంగానే, ఆదాము ఆది మానవుడైయుండెను. సకల



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మానవులు ఆదామునకు కుమారులు కుమార్తెలుగా జన్మించారు. కాబట్టి వారు ఈ లోకములోనికి పాపులుగా జన్మనెత్తుచున్నారు. వారిలో పాపపు స్వభావమున్నది. వారు దేవుని నుంచి వైదొలగియున్నారు. రక్షింపబడుట, విమోచింపబడుట మరియు క్రీస్తునందు నమ్మకముంచుట అనగా క్రీస్తులోనికి ఏకము చేయబడుట, క్రీస్తుకు చెందియుండుట అని అర్థం. క్రీస్తుతో ఐక్యము చేయబడుట అనగా ఆయన మూర్తిమంతములో భాగమై యుండుట అని అర్థం.
>
> — డా. టామ్ స్క్రెయినర్

> క్రీస్తుతో ఏకమైయుండుట వలన మనము క్రీస్తులోని ప్రయోజనములన్నియు పొందుతున్నాము. చరిత్ర సంబంధంగా ఈ ప్రయోజనాలు ఏమనగా: నీతిమంతులముగా తీర్చబడుట, పరిశుద్ధపరచబడుట, దత్తత చేసికొనబడుట — ఇవన్ని రక్షణలో మనము పొందియున్నవని మనము వర్ణిస్తాము. ఇవి క్రీస్తు నందు మాత్రమే ప్రాప్తిస్తాయి. కాబట్టి, ఈ ప్రయోజనాలను పొందడానికి మనము క్రీస్తుతో ఐక్యమైయుండుట మనకు ముఖ్యం, వాస్తవానికి, అది మనకు ఆవశ్యకం. అలాగైతే ఈ ప్రయోజనాలను మనము ఎలా పొందవచ్చు, లేక మనము క్రీస్తుతో కూడా ఎలా ఐక్యపరచబడతాము? మనము విశ్వాసము ద్వారా, విశ్వాసము ద్వారా మాత్రమే ఐక్యపరచబడతాము. దేవుడనుగ్రహించు ఆ విశ్వాస వరములోనికి, అనగా క్రీస్తుతో గల ఐక్యతలోనికి మనలను తెచ్చునది, విశ్వాసమే.
>
> — డా. జెఫ్రి జ్యూ

యేసు మరియు విశ్వాసుల మధ్య నెలకొనియుండు అత్యంత ప్రాధాన్యమైన ఈ ఐక్యత గుప్తమై యున్నదని దేవశాస్త్ర పండితులు తరచుగా చెప్పుచుందురు ఎందుకనగా ఈ ఐక్యత పనిచేయు తీరును బైబిలు ఖచ్చితముగా వివరించడం లేదు. కాని ఈ ఐక్యతలో మన దేహములు మరియు మన ఆత్మలు సహితం పాల్గొంటాయనే విషయాన్ని మాత్రం లేఖనము స్పష్టంగా తెలుపుతున్నది. యోహాను 15:4-7, రోమా 8:9-11, మరియు ఇంకా అనేకమైన ఇతర వాక్యభాగాలలో ఈ విషయాన్ని మనము చూడవచ్చు. ఒక ఉదాహరణగా, పౌలు 1 కొరింథీ 6:15-17లో వ్రాస్తున్న విషయాన్ని ఒకసారి గమనించండి;

> మీ దేహములు క్రీస్తునకు అవయవములై యున్నవని మీరెరుగరా? . . . అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు (1 కొరింథీ 6:15-17).

1834-1892 మధ్య కాలములో జీవించిన ప్రఖ్యాతిగాంచిన బాప్టిస్టు బోధకుడైన చార్లెస్ స్పర్జన్, ఎఫెసీ 5:30 ఆధారంగా ది మ్యాచ్లెస్ మిస్టరీ అనే తన ప్రసంగంలో క్రీస్తుతో నుండు ఐక్యతను గూర్చి మాటలాడాడు. ఆయన బోధించినదేమనగా:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మనకును క్రీస్తునకును మధ్య అత్యంత ప్రాధాన్యమైన ఐక్యత నెలకొని ఉంటుంది . . . అది ఐక్యత కాదు; అది గుర్తింపు. అది అంటుకట్టబడి యుండుటను అధిగమించిన విషయం; అది ఒక భాగంగా చేయబడుటయై యున్నది, మొత్తమంతటిలో ఒక ఆవశ్యకమైన భాగంగా చేయబడుటయైయున్నది . . . క్రీస్తు . . . ఆయన ప్రజలను కలిగియుండవలెను; వారు ఆయనకు ఆవశ్యకమైయున్నారు.

మనము ఆయన నుంచి తొలగింపబడినట్లయితే క్రీస్తు తానే నష్టపోవునంతగా, క్రీస్తుతో మనకు గల ఐక్యత ఎంతో ప్రాధాన్యమైనదైయున్నదని ఆలోచించడం ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. ఆయన మనలను ప్రేమిస్తున్నాడు, గనుక మనము ఆయన సొత్తైయుండునట్లు, ఆయన స్వాస్థ్యమై యుండునట్లు మన కొరకు మరణించాడు. మనము ఆయనతో ఏకమైయున్నాము గనుక, మన రక్షణ విషయంలో గల భద్రత, క్షమాపణ విషయమైన గొప్ప హామీ, మరియు దేవునితో కూడా మనకు గల సరైన స్థానము విషయమైన గొప్ప ప్రోత్సాహమును గూర్చిన అనుభూతిని ప్రతి విశ్వాసి అనుభవించవలెను. క్రీస్తు చేత పోషింపబడుచు, ఆయన పరిశుద్ధాత్మ చేత ఆదుకొనబడుటనుబట్టి, ఆ ఐక్యతలో నుంచి మనము ఎంతో బలమును రాబట్టుకొనవలెను. మనము క్రీస్తునందు దాచబడియున్నాము గనుక, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ దృష్టిలో మనము పరిపూర్ణులమైయున్నామని ఎరిగి, దేవునితో గల సహవాసం వలన ధైర్యం తెచ్చుకోవాలి. అలాగని, వారు మన పాపములనుబట్టి మనలను క్రమశిక్షణలో పెట్టరనేది దీని అర్థం కాదు. కాని వారు మనలను క్రమశిక్షణలో పెట్టినప్పుడు, మనము నిరంతరము దేవునితో ఏకమైయుండులాగున మనలను పరిపక్వత మరియు పరిపూర్ణతలోనికి తెచ్చుటకు ఉద్దేశింపబడినదై, అది అనురాగసహితమైనదై యుండు చర్యయవుతుందనేదే దీని అర్థం.

విశ్వాసులు క్రీస్తుతో కలిగియుండు ఐక్యతను గూర్చి మనము తెలుసుకున్నాము, గనుక క్రీస్తునందలి ఇతర విశ్వాసులతో గల ఐక్యతను గూర్చి ఇప్పుడు చూద్దాము.

## విశ్వాసులతో ఐక్యత

అదృశ్యమైన సంఘములోని ప్రతి ఒక్కరు క్రీస్తుతో ఏకమైయున్నారు గనుక, విశ్వాసులు కూడా ఆయన యందు ఒకరితో నొకరు ఐక్యమైయున్నారు. ఈ విషయాన్ని మనము రోమా 12:5, గలతీ 3:26-28, ఎఫెసీ 4:25, మరియు ఇంకా అనేకమైన ఇతర వాక్యభాగాలలో కూడా చూడవచ్చు. ఈ ఐక్యతను గూర్చి యేసు తన తండ్రితో యోహాను 17:22-23లో ఏమని మాటలాడాడో వినండి:

> మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమై యుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నా యందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపి తివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారినికూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని (యోహాను 17:22-23).

దృశ్యమైన సంఘముతో మనకు గల ఐక్యత, సంబంధములు మరియు అనుభవమునకు సంబంధించినదైయుండగా, అదృశ్యమైన సంఘముతో మనకు గల ఐక్యత, ఆత్మసంబంధమైనది మరియు సత్తాశాస్త్రమునకు సంబంధమైనదై యున్నది. మన అస్థిత్వములు క్రీస్తు మరియు ఆయన ఆత్మ ద్వారా కలిపి పెనవేయబడియున్నవి. తత్ఫలితంగా, 2 కొరింథీ 5:14-16, గలతీ 3:28, మరియు కొలొ 3:11లో పౌలు సెలవిస్తున్నట్టు, క్రీస్తునందు మనకందరికిని సమాన గౌరవమున్నది. 1 కొరింథీ 12:26లో మనము చదువుతున్నట్టు, ఒకరొకరి సుఖ దుఖములను, సాధకబాధకాలను సహితం మనము అనుభవిస్తాము.

అదృశ్యమైన సంఘము యొక్క సహవాసము పుడమిపైనున్న సంఘమునకే పరిమితమైనది కాదు; అది పరలోకమందలి సంఘమునకు, ఇది వరకే మరణించి ప్రభువుతో కూడా నుండుటకు పరమపదించిన ఆ విశ్వాసులకు కూడా వర్తిస్తుంది. పుడమిపై నున్న విశ్వాసులు క్రీస్తునందు మరియు క్రీస్తు ద్వారా ఒకరితో నొకరు గుప్తమైయున్న సహవాసము కలిగియున్నట్టు, ఇదే సహవాసమును — ఇప్పుడు పరలోకమందున్న విశ్వాసులతో సహా — మనము క్రీస్తుతో కూడా ఏకమైయున్న ప్రతి ఒక్కరితో కలిగియున్నాము. హెబ్రీ 11:4 మరియు హెబ్రీ 12:22-24 వంటి వాక్యభాగాలు మనకు ఈ విషయాన్ని బోధిస్తాయి.

సంఘము క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా చిత్రీకరింపబడినదనేది, ఈ వాస్తవమును నేర్పించడానికి లేఖనము ప్రయోగిస్తున్న గమనార్హమైన ఒక ప్రతి రూపమైయున్నది. దృశ్యమైన సంఘము, క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె వలె వ్యవహరింపబడుటలో ఒక అవగాహన ఉన్నది, కాని ఇది ఎల్లప్పుడు అదృశ్యమైన సంఘములోని పెండ్లి కుమార్తె సంపూర్ణము చేయబడవలెననే దృష్టికోణంతో కూడినదైయున్నది. ఈ విషయాన్ని మనము పాత నిబంధనలో యెషయా 54:5-8, హోషేయ 2:19-20, మరియు క్రొత్త నిబంధనలోని ఎఫెసీ 5:26-27లో చూడగలము. ఈ ప్రతి రూపముల నెరవేర్పు, ప్రకటన గ్రంథం 19వ అధ్యాయం ప్రకారం, పరిపూర్ణము చేయబడిన అదృశ్యమైన సంఘములో కనిపిస్తుంది.

ప్రకటన 19:6-8లో వ్రాయబడినట్టు, యోహాను యొక్క దర్శనమును గూర్చిన నివేదికను వినండి:

> అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము, సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి, గొఱ్ఱపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది; గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమ పరచెదమని చెప్పగా వింటిని. మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతిక్రియలు (ప్రకటన 19:6-8).

క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తె అనగా దానిలో విమోచింపబడిన సకల యుగములందలి పరిశుద్ధులుందురు, ఒకరితో నొకరు సహవాసముగలవారై, చేరియున్నారనే విషయాన్ని ఇచ్చట మనము గమనిస్తున్నాము. మనమందరము ఒక్కటిగా నిలువబడియుందుము, ప్రతి విశ్వాసి యొక్క నీతి క్రియలుగల ఒక్క వివాహ వస్త్రమును ధరించుకొందుము.

విశ్వాసులు క్రీస్తునందు ఒకరితో నొకరు ఐక్యమైయున్నారనే వాస్తవము నుంచి లేఖనము అనేక అన్వయములను రాబట్టుకుంటుంది. ప్రతి విశ్వాసి విలువైనవాడు మరియు క్రీస్తునకు తప్పనిసరిగా అవసరమైనవాడే అనే విషయాన్ని అది మనకు బోధిస్తుంది. మనము ఒకరి నొకరము గౌరవించుకొనవలెనని, ఒకరి కొకరము పరిచారము చేయవలెనని అది మనకు ఉపదేశిస్తుంది. మనము ఒకరి నొకరము జాలిగలవారమై, దయగలవారమై, మృదువైనవారమై మరియు సహనముగలవారమై, ఒకరి నొకరము క్షమించువారమై యుండాలని అది మనకు నేర్పిస్తుంది. ఇతరులు మన యెడల ఎలా ప్రవర్తించాలని మనము కోరుదుమో, మనము కూడా వారి యెడల అలాగే ప్రవర్తించాలని అది మనకు బోధిస్తుంది. ఎందుకనగా, మనము క్రీస్తు ద్వారా వారితో కలిగియున్న ఐక్యతలో, మన దేహములు ఏ విధంగా ఒక భాగమైయున్నవో, అదే విధంగా వారు కూడా ఒక భాగమైయున్నారు.

## ముగింపు

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన ఈ పాఠంలో, మనము సంఘము యొక్క సిద్ధాంతమును గూర్చి నేర్చుకున్నాము. సంఘము దేవుని చేత ఆయన యొక్క ప్రత్యేకమైన సమాజముగా ఆమోదింపబడిందని మనము చూశాము. సంఘము, వేరుగా ప్రత్యేకింపబడినది మరియు నిష్కళంకమైనదై, పరిశుద్ధమైనదనే వాస్తవమును మనము చర్చించాము. దాని సార్వత్రిక స్వభావమును గూర్చి మనము చెప్పుకున్నాము. మరియు అది పరిశుద్ధుల సహవాసమైయున్న విధానములను మనము వివరించాము.

ఆధునిక క్రైస్తవులముగా, సంఘమును గూర్చిన మన అనుభవం తరచుగా బైబిలు కాలములో ఉండిన దాని కంటె, లేక అపొస్తలుల విశ్వాస ప్రమాణము రూపుదిద్దుకొనుచుండిన రోజులలో కంటె చాలా భిన్నమైనదైయున్నది. కాని సంఘములోని జీవితానికి ములాధారంగా నున్న వాస్తవికతలు ఎన్నడును మారలేదు. సంఘము నేటికిని దేవుని నిబంధన జనమైయున్నది. సువార్తను లోకమునకు అందించడానికి, లోకమును ఈ పుడమిపై నున్న ఆయన రాజ్యముగా మార్చడానికి అది ఇంకను ఆయన ఏర్పరచుకొనిన పాత్రయైయున్నది. సంఘమైన మనము ప్రభువునకు పరిశుద్ధులమై యున్నాము. మనము ఆయన రాజ్యమైయున్నాము. మనము ఆయన ప్రజలము, ఆయనయందు ఒకరితో నొకరము ఏకమైయున్నాము. మరియు ప్రభువు తానే మన ద్వారా తన కార్యములను చేయుచున్నాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.